1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం | అక్టోబర్ 21.2024 | www.navatelangana.com

ఎల్లమ్మ మృతి పట్ల నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని పన్నాలగూడెం నందు తుండు ఎల్లమ్మ అనారోగ్యంతో మరణించడంతో స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్ ఆదివారం ఆమె మృత దేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పన్నాల పావని-శ్రీనివాసరెడ్డి, పన్నాల రాఘవరెడ్డి, కొండ రాములు, చౌగోని నాగయ్య, చౌగోని వెంకన్న, చౌగోని కర్నాకర్, కమ్మంపాటి యాదగిరి, చౌగోని భిక్షమయ్య, చౌగోనిసత్తయ్య, చౌగోనిగిరి, చౌగోని వెంకన్న, కమ్మంపాటి యాదగిరి, చౌగోని సత్తయ్య కొండ వెంకటేశం, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-చండూరు



రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలని గీత పనివారల సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె శంకరయ్యగౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గీత పనివారాల సంఘం 67వ వార్షికోత్సవాల సందర్భంగా ఆదివారం చండూరు మండల కేంద్రంలో గీత పనివారల సంఘం నాయకులతో కలిసి సంఘం జెండాను ఆవిష్కరించారు. గీత కార్మికుల రక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన కాటమయ్య రక్షణ కవచం పట్లవర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు గంట రమేష్,పల్లె యాదయ్య గౌడ్, బోయపల్లి వెంకటేశం, పల్లె మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

అధ్యయనం కోసం జిల్లాలో పర్యటించనున్న ప్రొహిబిషనరి అధికారుల బృందం

- 21 నుండి 28 వరకు గ్రామాలలో పర్యటన
- అధికారుల బృందం అధ్యయనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి
- కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



నల్గొండ జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల అధ్యయనం నిమిత్తం సివిల్ సర్వీసెస్ ప్రొహిబిషనరి అధికారుల బృందం జిల్లాలో వారం రోజులపాటు పర్యటించనున్నట్లు కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు.సివిల్ సర్వీసెస్ ప్రొబేషనరీ అధికారుల బృందం జిల్లా పర్యటనకు అవసరమైన ఏర్పాట్లు పై ఆదివారం ఆయన సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 21 నుండి 28 వరకు 8 రోజులపాటు జిల్లాలోని పీఏ పల్లి మండలం రంగారెడ్డిగూడెం, చింతపల్లి మండలం జర్పులతండా, దేవరకొండ మండలం కర్నాటి పల్లి, కొండమల్లేపల్లి మండలం ఇస్లావత్ తండా, పెండ్లిపాకల గ్రామాలలో ఈ అధికారుల బృందం పర్యటించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధ్యయం చేయనున్నట్లు తెలిపారు. ఈ బృందంలో 21 మంది అధికారులు ఉన్నారని, డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మానవనుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాకు రానున్నారని చెప్పారు. ఒక్కో గ్రామానికి ఐదు మంది చొప్పున కేటాయించడం జరిగిందని, సివిల్ సర్వీసెస్ ప్రొహిబిషన్ అధికారుల బృందం అధ్యయనానికి అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేకించి ఆయా గ్రామాల ప్రొఫైల్‌తో పాటు, గ్రామాలలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని తయారు చేయాలని, అన్ని విషయాలపై వారికి తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. సివిల్ సర్వీస్ ప్రొబేషనరీ అధికారుల బృందం 21 నుండి 24 నుండి వారికి కేటాయించిన గ్రామాలలోనే బసచేస్తారని,25న అదే మండలం మేజర్ గ్రామపంచాయతీలో అధ్యయనం చేస్తారని 26, 27వ తేదీలలో దేవరకొండ, నాగార్జునసాగర్ మున్సిపాలిటీలలో అధ్యయనం చేస్తారని తెలిపారు.వారికి అవసరమైన వసతి, భోజనం, ఇతర ఏర్పాట్లలో లోటు,పాట్లు లేకుండా చూసుకోవాలన్నారు.28న జిల్లాకేంద్రానికి వచ్చి తనతో సమావేశం అవుతారని, ఈ బృందానికి నోడల్ అధికారులుగా జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్, డీఆర్డీఓ ఉంటారన్నారు. ఆర్డీవోలు, సంబంధిత మండలాల ఎంపీడీవోలు, తహసిల్దారులు, అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సివిల్ సర్వీసెస్ ప్రొహిబిషనరీ అధికారుల బృందం పూర్తిస్థాయిలో అధ్యయనం చేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ.పూర్ణచంద్ర, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి : డీఎస్పీ

నవతెలంగాణ-మిర్యాలగూడ



యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని డీఎస్పీ రాజశేఖర్ రాజు అన్నారు. ఆదివారం పట్టణంలోని జనయే శ్రీ ఫౌండేషన్, షి టీమ్ ఆధ్వర్యంలో క్రైరేలి పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన డ్రగ్స్, ఆన్లైన్ బెట్టింగ్ అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా యువకులు తమ జీవితాలు బాగుపడాలన్నా, నాశనం కావాలన్నా 9,10 తరగతులు ఒక మలుపు అన్నారు. విద్యార్థులు, యువత బుద్ధిగా చదువుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉంటే వారి జీవితం బాగుపడుతుందన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. విద్యార్థులు తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకోవాలని, ఇప్పటి నుంచే తమ భవిష్యత్తుకు మంచి పునాదులు వేసుకోవాలని సూచించారు. డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే ఎలాంటి వ్యక్తుల సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు, ట్రోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత తన జీవితాన్ని నాశనం చేసుకోకుండా చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సదస్సులో షీ టీం ఎస్సై నరేష్, ఏఎస్ఐ బిక్షం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు కొర్ర కృష్ణ కాంత్ నాయక్, వద్య వెంకట్ రామ్, ఫౌండేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు పల్లె కిషోర్ కుమార్, ప్రధాన కార్యదర్శి, తాజ్ బాబా, ఫౌండేషన్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు జాజాల కృష్ణ, ఫౌండేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, క్రైరేలి పాఠశాల కరస్పాండెంట్ షేక్ అహ్మద్, డాక్టర్ బాలాజీ, అడ్వకేట్లు జాకీర్, శ్రీధర్ గౌడ్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి, వరంగల్ జిల్లా జాన యేత్రి ఫౌండేషన్ అధ్యక్షులు రహీం ఖాన్, ఆరీగుద్దీన్, యాదగిరి, షాహిద్, రఫీ చరణ్ రాఘవ, అలీముద్దీన్, అమీర్ అలీ, రషీద్, సోహేల్, హేమ్లు, అభినందన సందీప్ షేర్ హౌస్, లింగరాజు, విజయ్, సైదులు, ద్రోణాచారి లక్ష్మణ్ మస్తాన్ అంజి, తదితరులు పాల్గొన్నారు.

చండూరు ప్రభుత్వ పాఠశాల హెచ్ఎంను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-చండూరు



స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్లో వంట చేసే తమపై అసభ్య పదజాలంతో ప్రిన్సిపాల్ దూషిస్తున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు వంట చేసే మహిళలు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్‌లు డిమాండ్ చేశారు.ఆదివారం ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన చండూరు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పేద మధ్యతరగతి విద్యార్థులకు భోజనం వండి పెడుతున్న మధ్యాహ్న భోజన కార్మికులను మహిళలని చూడకుండా ఇష్టానుసారంగా అసభ్యకరమైన, అవమానకరమైన పదాలతో దూషిస్తూ, మహిళలను కించపరిచే విధంగా అసహ్యకరంగా ద్వందార్థాలు వచ్చేవిదంగా, వెకిలిగా మాట్లాడుతున్నందున అతనిపై తగిన విచారణ చేసి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ప్రధానోపాధ్యాయులు వంట మనుషుల పట్లనే ఈ విధంగా వ్యవహరిస్తే పాఠశాలలో ని ఉపాధ్యాయినిల పట్ల, విద్యార్థినుల పట్ల ఏ విధంగా ప్రవర్తిస్తారో సంభందిత అధికారులు అర్థం చేసుకొని అతని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.మధ్యాహ్న భోజన కార్మికులకు వచ్చే బిల్లులను మొత్తం వంట మనుషుల అకౌంట్లో వేయాల్సింది పోయి స్వయంగా తన అకౌంట్లోనే వేయించుకుంటూ మధ్యాహ్న భోజన కార్మికుల కడుపు కొడుతున్నరని విమర్శించారు.ఈ విషయంపై విచారణ జరిపించాలని కోరారు.ఈ సమావేశంలో స్పందన,ప్రణవి, నవదీప్, కిరణ్, మున్నా,జోసెఫ్,వంశి పాల్గొన్నారు.

నాలుగేండ్ల కుర్రాడు పేదలకు అన్నదానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న మీల్స్ ఆన్ వీల్స్ 713వ రోజు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మిర్యాలగూడ పట్టణవాసి భవిరిశెట్టి మధు స్వప్న దంపతుల గారాలపట్టి భవిరి శెట్టి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా పేదలకు అల్పాహార వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పేదలకు అన్నదానం చేసి ప్రభుత్వ పాఠశాలకు బీరువా అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా మీల్స్ ఆన్ వీల్స్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ లయన్ మాసెట్టి శ్రీనివాస్ మాట్లాడారు. నాలుగేళ్ల వయసు ప్రాయంలోనే పేదలకు సాయం చేయాలన్న ఆలోచనతో.. తను దాచుకున్న డబ్బులలో కొంత భాగాన్ని వెచ్చించి అల్పాహార వితరణ కార్యక్రమానికి వెచ్చించిన శ్రీనివాస్ గుప్త కు లయన్స్ క్లబ్ తరపున ఆశీర్వాదాలు అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా మరో చిన్నారి శివరాం రెడ్డి జన్మదిన సందర్భంగా పేదలకు అల్పాహార వితరణ కార్యక్రమంలో తన వంతు సహాయాన్ని అందజేసినాడు.ఈ కార్యక్రమంలో చిలక స్వప్న-జానారెడ్డి, సూదిని వెంకటరెడ్డి-లక్ష్మమ్మ, లయన్ లీడర్స్ కోలా సైదులు, సింగు రాంబాబు, రామ్ రెడ్డి, గట్టు వెంకటేశ్వర్లు, పరమేష్, తారా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

'ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి'

నవతెలంగాణ-మాడుగులపల్లి

భద్రాచలంలో కొత్తగూడెంలో జరిగే ఐద్వా రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని ఆదివారం ఐద్వా పోస్టర్లను ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన, జిల్లా కమిటీ సభ్యురాలు తంగేళ్ల నాగమణి పాములపాడు గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాదూరు గోవర్ధన, జిల్లా కమిటీ సభ్యురాలు నాగమణి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయన్నారు. అదేవిధంగా కేరళ తరహా 14 రకాల వస్తువులను మన రాష్ట్రంలో కూడా రేషన్ షాపుల ద్వారా ఇవ్వాలని మహిళలకు మహిళ భరోసా రూ. 2500 అమలు చేయాలని,బస్సుల రద్దీ దృష్ట్యా బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంద్రమ్మ, పద్మ మంగమ్మ, పిచ్చమ్మ, ఐద్వా నాయకురాలు మంగమ్మ, సావిత్రమ్మ పాల్గొన్నారు.

మృతుల కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ 16వ వార్డులో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన గడగోజు వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిన ఆర్థికసాయాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితశ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఘర్షకోటి సైదులు, యాసారపు వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ ఏర్పాటు

నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్లగొండ పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ఉద్యోగ సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో దేశంలో అమలవుతున్న ఈ డబ్ల్యూ ఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు.ఈ సమావేశంలో నల్లగొండ జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీని ఎన్నుకున్నారు. జేఏసీ సభ్యులుగా కొంపెల్లి బిక్షపతి, వంగూరు నారాయణ యాదవ్, హోలీ సమీర్‌కుమార్, కొన్ని శంకర్‌గౌడ్, వేముల శేఖర్, సిరందాసు రామదాస్, కృష్ణకాంత్, ఎస్‌డి అలీమ్, మండల ఆంజనేయులు, నాగయ్య, నిమ్మనగోటి జనార్థన్, కే కృష్ణయ్య, సిరిసిల్లవాడ చంద్రం, మామిడి సైదులు, పందిరి గోపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని తాటికల్ గ్రామ సమీపంలో లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో ఆదివారం సుభాష్ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో తుమ్మల వెంకటేశ్వర్లు, పిల్లి రామకృష్ణ, బసవోజు నాగ చారి, పొట్టబత్తుల శేఖర్, శ్రీకాంత్, నాగేంద్ర, భూపతి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీగా యాదగిరి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

టీఎన్జీవో యూనియన్ తెలంగాణ పంచాయతీ సెక్రటరీ డిస్ట్రిక్ట్ సెంట్రల్ ఫారం బాడీకి ఆదివారం జరిగిన ఎలక్షన్స్‌లో.. మిర్యాలగూడ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఉట్లపల్లి గ్రామ పంచాయతీ సెక్రటరీ పెసర యాదగిరి ముదిరాజ్ ఎన్నికయ్యారు. అదేవిధంగా మిర్యాలగూడ మండలం జాయింట్ సెక్రటరీగా అవంతిపురం గ్రామపంచాయతీ సెక్రటరీ సోమిడి గాయత్రి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు వారికీ శుభాకంక్షాలు తెలిపారు.

పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలి

నవతెలంగాణ-వేములపల్లి

రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందివ్వాలని మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులు కొనుగోలు చేసిన తమ భూములను రిజిస్ట్రేషన్ చేసుకుని నెలలు గడుస్తున్న పాస్ పుస్తకాలు అందడం లేదన్నారు. ప్రభుత్వ ఆదాయం కోసం మాత్రమే రిజిస్ట్రేషన్ చేస్తున్నారన్నారు. రైతులకు పెండింగ్‌లో ఉన్న భూమి పట్టాదారు పాసు పుస్తకాలను వెంటనే అందచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రేమిడాల బిక్షం, ఏలగబోయిన సైదులు, చిలకల సైదులు, ఈట సత్యం తదితరులు పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని తూర్పు తండాకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ జరుపుల బిచ్చు నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.విషయం తెలుసుకున్న తనతో పాటు చదువుకున్న 2008 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు ఆదివారం అతని కుటుంబాన్ని ఓదార్చి 55000 రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 5000 రూపాయలతో నెలకు సరిపడా సరుకులను కుటుంబానికి అందజేశారు.మృతుడికి భార్య,కుమార్తె, కుమారుడు ఉన్నారు.భవిష్యత్తులో కుటుంబానికి ఏ అవసరం వచ్చిన తమకు తెలియజేస్తే తోచినంత సహాయం అందచేస్తామని మిత్రులు భరోసా కల్పించారు.

రైతు భరోసా ఇచ్చేంతవరకు ఉద్యమం

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



రైతు భరోసా డబ్బులు రైతులకు ఇచ్చేంతవరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో రైతు భరోసా లేనట్లే అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం పట్టణంలోని రెడ్డి కాలనీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి పార్టీ నాయకులు, గులాబి శ్రేణులు, అభిమానులు, రైతులు, ప్లకార్డులు చేత బూని సాగర్ రోడ్డు, శకుంతల టాకీసు, ఆర్టీసీ బస్టాండ్ మీదుగా రాజీవ్ చౌక్ (రౌండ్ వద్ద) నిరసన ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టి ధర్నా, దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు మాట్లాడారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డీసీఎంఎస్ జిల్లా వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, సీనియర్ నాయకులు నాగార్జున చారి, బాబాయ్, కరుణాకర్ రెడ్డి, హాతిరామ్ నాయక్, రవీందర్ నాయక్ వినోద్ నాయక్, టిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షోయబ్,, యువజన విభాగం పట్టణ ప్రధాన కార్యదర్శి సాదినేని శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి గయాస్, మాజీ వైస్ ఎంపీపీ సైదులు, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ: రైతుబంధు భరోసాపై ప్రజలలో ఉన్న అనుమానాలు కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేసిందని ప్రముఖ న్యాయవాది బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్ గౌడ్ అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండు ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. రాస్తారోకి సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా పట్టణ సీఐ నరసింహులు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ,మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు రమావత్ నర్సింహ,జనీబాబా,బాబా,ఆఫ్రోజ్,పల్లా లోహిత్ రెడ్డి,నల్లగసు సత్యనారాయణ,సూర, జెల్ల రేణు,పొట్ట మధు, పాత్లవత్ లక్ష్మణ్, జమీర్ బాబా,మాడం రాములు,దూడ బావోజీ, జూలూరు రమేష్ గౌడ్,సభవత్ నరహరి,గుండాల వెంకట్,అడరపు హరికృష్ణ,జానీ,పగిడిమర్రి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర: రైతులకి రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆదివారం నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ నోముల భగత్ కుమార్ ఆదేశానుసారం పెద్దవూర మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జటావత్ రవి నాయక్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మని దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నడ్డి లింగయ్య,రమావత్ రవి నాయక్,ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ రవి నాయక్ గారు,పోద్దిళ్ళ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,బుడిగపాక లక్ష్మయ్య,బుడిగపాక సత్యనారాయణ,శశిధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,హరి నాయక్, యాదయ్య, గుండాల పాపయ్య గారు, చిన్నపాక రమేష్ గారు, బిచ్చు నాయక్ తెలియజేశారు.

గుడిపల్లి: రైతు భరోసా విడుదల చేయాలనీ అంగడిపేట ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎలుగూరి వల్లపురెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం వానాకాల రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని కోరారు. రైతులపై ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని బీఆర్ఎస్ తరపున కొట్లాడుతామని ఆయన అన్నారు. తక్షణమే ప్రభుత్వం రైతు భరోసా రూ.15వేలు విడుదల చేయాలనీ అతను కోరారు.

మర్రిగూడ: రైతు భరోసా నిధులు విడుదల చేయాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తోటకూరి శంకర్,మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బచ్చు రామకృష్ణ, నారాయణరావు, ప్యాక్స్ చైర్మన్ పందుల యాదయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ఊరు పక్క సరిత నగేష్,చెరుకు శ్రీరామ్ గౌడ్,రాపోలు యాదగిరి,వల్లంల సంతోష్ యాదవ్,ఏర్పుల అంజయ్య, కొలుకులపల్లి యాదయ్య పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్: రైతుభరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా బిఆర్ఎస్ శ్రేణులు మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పడిగం నాగయ్య ముదిరాజ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా బంజారా సేవా సంగం నియోజకవర్గ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కెతవత్ బిక్ష నాయక్ ,మెరవత్ హతిరం,యూత్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీను ముదిరాజ్,రామావత్ బాను రథోడ్, నల్లబోత్ శంకర్, ఇరిగి రవి, మాజీ ఎంపీటీసీ బగ్గు నాయక్, యల్లయ్య, బుచ్చి బాబు, అబ్బయ్య గుండాల కృష్ణ, కోటి, నల్లబోతు కొండలు, తులసిరాం, నంధ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

త్రిపురారం: రైతు భరోసా విడుదల చేయాలని మండల కేంద్రంలోని ప్రధాన రహదారి సెంటర్లో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యంసి కోటిరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ట్రైకర్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్, త్రిపురారం తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి,బి.ఆర్.యస్ సీనియర్ నాయకులు అనుముల శ్యాంసుందర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కామర్ల జానయ్య,చారి, సత్యనారాయణ, బైరం కృష్ణ, నాగరాజు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

సెలవుల్లో బడులు నడుపుతున్న నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ



సెలవు రోజుల్లో బడులు నడుపుతున్న నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పూట బడులు నడుపుతున్న నారాయణ విద్యాసంస్థల ముందు నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రయివేటు విద్యాసంస్థల ఆగడాలు రోజు రోజుకు పెరిగి పోతున్నాయని చెప్పారు. ప్రయివేటు విద్యాసంస్థలు కార్పొరేట్ విద్యా సంస్థలు బట్టి చదువులతో ఫీజుల కోసం విద్యార్థులను మానసికంగా దెబ్బతిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే డీఈఓ స్పందించి నారాయణ విద్యా సంస్థల గుర్తింపును రద్దు చేసి, సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం కూడా పాఠశాల నిర్వహించడంతో విద్యార్థులలో ఒత్తిడి పెరిగి ప్రశాంతతను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే ఎస్ఎఫ్ఐ విద్యాసంస్థల ముందు ప్రత్యక్షంగా పూనుకుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి నుమాన్, నగేష్, ప్రేమ్, కిరణ్, తరుణ్, వెంకన్న, కార్తీక్, ప్రసాద్, ఉదయ్ పాల్గొన్నారు.

ఐద్వా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 21, 22, 23వ తేదీలలో జరిగే ఐద్వా నాలుగవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ నల్గొండ మండలంలోని జీకే అన్నారం గ్రామంలో ఆదివారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హత్యలు, హత్యాచారాలు నిత్యం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వాలు మారినా మహిళల సమస్యలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని ఆవేదన చెందారు. కాంగ్రెస్ ప్రభుత్వము ఆరు వాగ్దానాలు చేశారు కానీ అందులో ఉచిత బస్సు ఒకటి మాత్రమే వచ్చిందన్నారు. గ్యాస్ సబ్సిడీలు, రేషన్ కార్డులు, మహాలక్ష్మి పథకం అమలు చేస్తామని చెప్పి ఒక పథకాన్ని మాత్రమే అమలు చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భాగ్యమ్మ, సైదమ్మ, అంజమ్మ, పార్వతమ్మ, లక్ష్మమ్మ, ఆల్యమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

22న కలెక్టరేట్ ముట్టడి

- బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఐతగోని జనార్దన్‌గౌడ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పెండింగ్‌లో ఉన్న ఫీజురీయాంబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఈనెల 22న జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాని నిర్వహిస్తున్నామని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్‌గౌడ్ తెలిపారు.బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యాలయంలో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణన్న ఆదేశాల రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజురీయాంబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి, బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోగాకు రవికుమార్‌యాదవ్, మేడబోయిన తరుణ్ కుమార్‌యాదవ్, సాయికుమార్, మండల సురేష్, గుణబోయిన గౌతం, బచ్చనబోయిన్ రాజు, కడారి శోభన బాబు, పంగ రమేష్, కడాయి స్వామి, పానుగంటి దుర్గాప్రసాద్, గొడ్డటిశివ, కాటన్ కిరణ్, కాటమహేష్, బన్నీ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితురాలికి సాయం

నవతెలంగాణ-మిర్యాలగూడ

రోడ్డు ప్రమాదానికి గురైన బాధితురాలికి వీబీయస్ ఫౌండేషన్ డైరెక్టర్లు ఎన్‌సి.భరత్‌రెడ్డి, వంశీ, నీనన్‌లు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని బాధితురాలి భర్తకు ఆదివారం అందచేశారు. ఇటీవల నిడమనూరు మండలం బొక్కమంతులపాడు గ్రామానికి చెందని గ్యార విక్రమ్, భార్య శివరాణి, 7 నెలల పాపతో కలిసి ద్విచక్ర వాహనంపై పెద్దఅడిషర్లపల్లిలో అత్తగారి ఇంటికి వెళ్తుండగా హాలియా సమీపంలో వెనుక నుంచి లారీ ఢీకొట్టడంతో శివరాణితోపాటు 7 నెలల పాపకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో చేర్పించి ప్రథమ చికిత్స నిర్వహించి పరిస్థితి విషమంగా ఉండడంతో హైద్రాబాద్ నిమ్స్‌కు తరలించగా 7 నెలల పాప మృతిచెందగా శివరాణికి వైద్యులు చికిత్స నిర్వహించి ఆపరేషన్ చేశారు. వృత్తిరిత్యా కూలీలైన వీరు ఆర్థిక ఇబ్బందులతో ఉండడంతో ఈ ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-చండూరు



తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వకుండా రైతులను మోసం చేసినందుకు గాను, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతులకి రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు ఆదివారం మునుగోడు ఇన్‌చార్జి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక చౌరస్తాలో ధర్నా, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ, కౌన్సిలర్ తోకల వెంకన్న మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎలక్షన్ హామీలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రైతు బంధు పథకాన్ని రైతు భరోసగా మార్చి ఎకరాకు రూ.7500 వేలు చొప్పున సంవత్సరానికి రూ.15000 వేలు రూపాయలు రైతులకు ఇస్తామని చెప్పి, అధికారంలోకి రాగానే ప్రభుత్వము ఇప్పుడు అప్పుడు ఇస్తామని చెప్పి రైతులను మోసం చేస్తూ వస్తూ.. రైతులను నట్టేట ముంచుతున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలార్ అన్నెపర్తి శేఖర్, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కొత్తపాటి సతీష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గుర్రం వెంకట్‌రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు కురపాటి సుదర్శన్, మండల పార్టీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్‌గౌడ్, పెద్దగోని వెంకన్న, తేలుకుంట్ల చంద్రశేఖర్, తేలుకుంట్ల జానయ్య, గండురి నరేష్, భూతరాజు వెంకన్న, ఇడికోజు నాగరాజు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి



నవతెలంగాణ-చివ్వెంల

విద్యుద్ఘాతంతో ఓ వ్యక్తి ఒకరు మృతి చెందిన ఘటన సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని ఖాసింపేటలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై కనకరత్నం తెలిపిన వివరాల ప్రకారం.. ఖాసీంపేటకు చెందిన పందుల జానకి రాములు గౌడ్(50) అదే గ్రామానికి చెందిన మద్ది శ్రీనివాస్ పొలంలో మందు కొట్టడానికి వెళ్లారు. మందు కొడుతుండగా అప్పటికే కరెంటు వైరు తెగి పొలంలో పడి ఉన్నది. పొలం ఎత్తుగా ఉండడంతో దానిని చూడకుండా మందు కొట్టుకుంటూ ముందుకు వెళ్తున్న క్రమంలో జానకి రాములుకు తీగ తగిలి విద్యుద్ఘాతానికి గురై అక్కడిక్కడే మరణించారు. అతనిని కాపాడబోయిన మద్ది శ్రీనివాస్‌కు గాయాలయ్యాయి. ప్రస్తుతం అతను చికిత్స పొందుతున్నారు. కరెంట్ వైరు తెగి పడటంలో నిర్లక్ష్యం వహించి, తెగిపడిన వైరును సరి చేయకుండా వదిలేసిన లైన్ మెన్, ఏఈలపై చర్యలు తీసుకోవాలని మృతుని కుమారుడు శివ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కనక రత్నం వెల్లడించారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంగానే చనిపోయారని జానకిరాములు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ తొలి వీర వనిత ఐలమ్మ

- విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే మందుల సామేలు



నవతెలంగాణ-అర్వపల్లి

తెలంగాణ తొలి వీరవనిత చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మండలంలోని జాజిరెడ్డిగూడెం గ్రామంలో శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి రజక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి కోసం ముక్తి కోసం అలనాటి తెలంగాణ విముక్తి కోసం చేసిన త్యాగాలు మరువలేనివన ప్రజల గుండెల్లో వి చిరస్థాయిగా నిలిచిపోతాయని గుర్తు చేశారు. గ్రామానికి చెందిన గుడిపల్లి మధుకర్ రెడ్డి పలువురు దాతల సహాయంతో చేసిన వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరూరి యోగానంద చార్యులు బీరవో లు సోమిరెడ్డి కుంట్ల సురేందర్ రెడ్డి సామ అభిషేక్ రెడ్డి ఈదుల వీర పాపయ్య పోలబోయిన కిరణ్ కుమార్ శంకర్ రజక సంఘం నాయకులు గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

రైతు భరోసా వెంటనే ఇవ్వాలి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్
- జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు, నిరసనలు

నవతెలంగాణ-సూర్యాపేట

రైతులను నట్టేట ముంచిన సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే రైతు భరోసా విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఆదివారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడారు. ఆనాడు వరంగల్ డిక్లరేషన్ మ్యాని ఫెస్టో లో రైతులను మభ్యపెట్టే మాటలు చెప్పి ఈనాడు తెలంగాణ రాష్ట్ర రైతులను



కన్నీళ్లు పెట్టించడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఇవాళ సిగ్గు లేకుండా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తమ దగ్గర డబ్బులు లేవంటూ ఇప్పుడు రైతు భరోసా ఇవ్వలేమని, వచ్చే వానకాలం ఇస్తామని అనడం ఇది ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చేంతవరకు బిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థల మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జీడి బిక్షం, నెమ్మది బిక్షం , బండారు రాజా పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు దాటినప్పటికిని సంక్షేమ పథకాల అమల్లో విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్,బిఆర్ఎస్ నాయకులు నరోత్తమారెడ్డి,దూపటి రవి,కందుకూరి ప్రవీణ్,బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కందుకూరు బాబు, ఆనగందుల మల్లేష్,బర్ల వెంకన్న,నానీ,అడ్డబొట్టు చారి,మూల వెంకట్ రెడ్డి,కారుపోతుల నరేష్,మహేష్,యాకూబ్ నాయక్,షకీల్ జంపాల వెంకన్న మెడపు సురేందర్, వీరయ్య పాల్గొన్నారు.

నూతనకల్: రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో దంతాలపల్లి సూర్యాపేట ప్రధాన రహదారిపై నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి మాజీ సర్పంచ్ కొంపల్లి రాంరెడ్డి ,బిఆర్ఎస్ మండల నాయకులు గార్దుల లింగరాజు, జక్కి పరమేష్, బత్తుల సాయిలుగౌడ్, నాగు నాయక్, బయ్య సందీప్, కొనతం కృష్ణారెడ్డి, మిర్యాల ప్రవీణ్, పంతం యాకయ్య, జట్టంగి వెంకన్న పాల్గొన్నారు.

తుంగతుర్తి : కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నిరసన కార్యక్రమానికి



రైతులు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాజుల యాదగిరి,గోపగాని శ్రీనివాస్,నాగయ్య,చింతకుంట్ల మనోజ్,వెలుగు వెంకన్న,జటంగి రవి,ఉప్పుల నాగమల్లు,యాకు నాయక్ పాల్గొన్నారు.

చివ్వెంల: రైతు భరోసా నిధులు ఇవ్వడం కుదరదని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు వ్యాఖ్యలు నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలలో భాగంగా మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల దిష్టి బొమ్మలను దహనం చేశారు.

ఆత్మకూర్ ఎస్ : రైతులకు వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని బిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో



నెమ్మికల్ వద్ద సూర్యాపేట దంతాలపల్లి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తూడి నరసింహారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రసాద్ కాసగాని బ్రహ్మం, ముద్దం కృష్ణారెడ్డి, ముద్దం మదుసుదన్ రెడ్డి, ముస్కు మోహన్ రెడ్డి, బిజిగ సైదులు, బెల్లంకొండ యాదగిరి, సానబోయిన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : రైతులకు రైతు భరోసా అందించే వరకు బీఆర్ఎస్ పార్టీ వారికి అండగా ఉండి పోరాటం చేస్తుందని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు జక్కుల నాగేశ్వరరావు అబ్దుల్ నబి అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తదుపరి 7500 ఎకరాకు రైతు భరోసా ఇస్తానని హామీ ఇచ్చి రైతులను మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేఎల్ఎన్ రెడ్డి పచ్చిపాల ఉపేందర్ బెల్లంకొండ అమర్ గువ్వల వీరయ్య మాజీ ఎంపీటీసీ చీకూరి రాజారావు పాల్గొన్నారు

అర్వపల్లి: రైతుభరోసా డబ్బులను వెంటనే చెల్లించాలని కోరుతూ మండల కేంద్రంలో మాజీ జడ్పీటీసీ, బిఆర్ఎస్ జిల్లా నాయకులు దావుల వీరప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కడారి నరేష్, ఓర్సు వెంకన్న, సంపతి కిరణ్,దుబ్బాక ఎల్లంరాజు, లింగంపల్లి రవీందర్, కసనబోయిన వెంకన్న, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పొట్టేపాక సైదులు, ఖమ్మంపాటి కర్ణాకర్ నాయకులు బైరబోయిన పెద్దయ్య మామిడాల రాజలింగం పాల్గొన్నారు.

అలాగే.. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గుండగాని సోమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వల్లపు గంగయ్య, మండల ప్రధాన కార్యదర్శి మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి పంది యుగంధర్ మాజీ గ్రంథాలయ చైర్మన్ వెంకన్న బీసీ సెల్ అధ్యక్షులు సురేష్ వెంకన్న పాల్గొన్నారు.

కోదాడటౌన్ : రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. కోదాడ పట్టణంలో రంగా థియేటర్ సెంటర్‌లో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నయీమ్ మాట్లాడుతూ.. ఈ మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకాని హామిలు ఇచ్చి రైతుల నడ్డి విరిచిందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు ఎం.డీ.ఇమ్రాన్ ఖాన్, కర్ల సుందర్ బాబు, చింతల



నాగేశ్వరరావు, సంగిశెట్టి గోపాల్, చింతల లింగయ్య, షేక్ అబ్బు బకర్, షేక్ ఆరీఫ్, కాసాని మల్లయ్య గౌడ్, చలిగంటి వెంకట్, గంధం శ్రీను గొర్రె రాజేష్, టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు, కర్ల నర్సయ్య, పంది లక్ష్మయ్య, షేక్ నిస్సార్, బడేమియా పాల్గొన్నారు.

చిలుకూరు: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచుతున్నదని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అక్కినపల్లి జానకి రామాచారి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కోదాడ జడ్చర్ల జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దొడ్డ సురేష్ బట్టు శివాజీ నాయక్ తాళ్లూరి శ్రీను ఎస్ కే జానీ మియా అనంతుల వెంకటయ్య శ్రీను ఓబులు వెంకయ్య పాల్గొన్నారు.

అంగవైకల్యంతో బాధపడుతున్న వారికి చేయూత



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని మూడో వార్డులో అంగవైకల్యంతో బాధపడుతున్న ఒకే కుటుంబానికి చెందిన నాగచారి లక్ష్మణాచార్యుల కుటుంబానికి ఆర్థిక చేయూత అందించేలా మున్సిపల్ వైస్ చైర్మెన్ కోతి సంపత్ రెడ్డి సహకరించారు. పక్షపాతంతో ఒకరు బ్రెయిన్ స్ట్రోక్‌తో మరొకరు బాధపడుతున్న విషయం తెలుసుకొని ఎంజి ఎఫ్ నరేష్‌కు విషయం తెలిపి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. దీంతో నరేష్ స్పందించి ఆ కుటుంబానికి ప్రతి నెల 3 వేల రూపాయల చొప్పున పెన్షన్ తమ సంస్థ ద్వారా ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ప్రతినెల ఆరవ తేదీన రూ.3 వేలచొప్పున సంవత్సరానికి 36 వేలు ఆర్థిక సహాయం అందించనున్నారు. ఈ కార్యక్రమంలో ఫోటో వాట్సప్లో గంజి శివ వెంకట్ రెడ్డి రాధిక పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-కోదాడరూరల్

సూర్యాపేట జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన వంగవీటి రామారావుని కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం నాయకులు షేక్ రఫీ వారి బృందంతో కలిసి కొమరబండలో ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా షేక్ రఫీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నిబద్ధత కలిగిన పార్టీ అన్నారు. పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పార్టీ గెలిచినా ఓడిన పార్టీని నమ్ముకుని నిరంతరం పార్టీ అభివృద్ధి కోసం వంగవీటి రామారావు చేసిన కృషి కి జిల్లా గ్రంథాల కమిటీ చైర్మన్ పదవితో ఫలితం లభించినట్లుగా తాము భావిస్తున్నట్లు తెలిపారు. కీలకమైన జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి కు తమ కాంగ్రెస్ పార్టీ వికలాంగుల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంతగాని అంజయ్య, చింతకుంట్ల సూర్యం, కొమ్ముజడ రామారావు పాల్గొన్నారు.

నేటి నుంచి ఐద్వా రాష్ట్ర 4వ మహాసభలు

నవతెలంగాణ-గరిడేపల్లి

నేటి నుండి 23 వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు సుందరి రమాదేవి పిలుపునిచ్చారు ఆదివారం మండలంలో కీతవారిగూడెం సీపీఎం కార్యాలయం ముందు రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్స్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు సుందరి రమాదేవి గారు జండా ఆవిష్కరణ చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి మహిళా సంఘం సభ్యురాలు భూతం సరిత పాలెల్లి వీరమ్మ జుట్టు కొండ కళమ్మ బొల్లేపల్లి రాములమ్మ ఆవుల సైదమ్మ ఆవుల సరోజన ఆవుల ఎంకమ్మ వట్టియాల ఉమా ఎల్లాల పిచ్చమ్మ జుట్టు కొండా సీతమ్మ బాదే ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాయలమ్మ మృతి బాధాకరం: మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని నాగిరెడ్డిగూడెం ఆవాస గ్రామం బెట్టెగూడెంకు చెందిన కాంగ్రెస్ నాయకుడు, మంద సైదులు తల్లి మంద రాయాలమ్మ మృతి బాధాకరమని మాజీ ఎంపిపి భూక్యా గోపాల్ నాయక్, మాజి ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్‌లు తెలిపారు. స్థానిక నాయకులతో కలిసి ఆమె పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మల్గిరెడ్డి సైదిరెడ్డి, కసిరెడ్డి వెంకట్ రెడ్డి, పిడమర్తి ప్రేమ్ కుమార్,ముల్కలపల్లి శ్రీను, ఆరోను, ఇంజమూరు రాములు,ప్రవీణ్, సల్మాన్, మహేష్ పాల్గొన్నారు.

'గ్రూప్-1 పరీక్షలు వాయిదా వేయాలి'

నవతెలంగాణ-తిరుమలగిరి

గ్రూప్1 పరీక్షలు వాయిదా వేయాలని జీవో 29ని కూడా రద్దు చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) స్టేట్ కోఆర్డినేటర్ హరీష్ డిమాండ్ చేశారు. ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నదన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆఫీసులు ముట్టడికి కూడా వెనకడుగు వేయబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు నవీన్, రాకేష్, వేణు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

తుంగతుర్తి ఎస్ఐగా క్రాంతికుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్గా ఆదివారం క్రాంతి కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ ఏడుకొండలు బదిలీపై వెళ్లపుగా అతని స్థానంలో నల్గొండ మహిళా స్టేషన్ నుండి క్రాంతి కుమార్ ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని,అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.జూదం, అక్రమ మద్యం, ఇసుక అక్రమ రవాణా,పిడిఎస్ బియ్యం,మత్తు పదార్థాల రవాణాలో రాజీపడే ప్రసక్తి లేదని అన్నారు .శాంతి భద్రతల పరిరక్షణకు మండల ప్రజలు సహకరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో సిఐ శ్రీను నాయక్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఆర్డీఆర్ సుడిగాలి పర్యటన

- పలు కార్యక్రమాల ప్రారంభాలు, పలకరింపులతో బిజీ బిజీ

నవతెలంగాణ-సూర్యాపేట

మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదివారం జిల్లా కేంద్రంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. దసరా పండుగ తర్వాత ఆయన పట్టణానికి రావడంతో నియోజకవర్గంలోని పలు మండలాలు, గ్రామాల నుండి ప్రజాప్రతినిధులు, నాయకులు వైట్ హౌజ్‌కు తరలి వచ్చి దామన్నను కలిశారు. ఈ సందర్భంగా దామన్నతో పాటు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి.అంజద్ అలిలు



స్థానిక 5వ వార్డులో ఉచిత వాటర్ ప్లాంట్‌ను ప్రాంభించారు. అనంతరం వారు 43వ వార్డు కౌన్సిలర్ నామ అరుణ భర్త జిల్లా కాంగ్రెస్ నాయకుడు నామ ప్రవీణ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించారు. తిరిగి మద్దిరాల మండలంలోని గుమ్మడవెళ్లి గ్రామంలో తోట లక్ష్మయ్య దశదిన కర్మ



కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం సూర్యాపేట పబ్లిక్ క్లబ్‌లో యస్‌యస్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తర్వాత పట్టణంలోని జెఫంక్షన్ హాల్లో స్రవంతి-దశరథల కుమార్తె ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. రాంరెడ్డి వరూధిని దేవి జ్ఞాపకర్థం కాసరబాద గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రాంభించారు. కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దామన్న విజ్ఞప్తి చేశారు. ఆయా కార్యక్రమాలల్లో డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, తుంగతుర్తి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నర్సయ్య,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి,పబ్లిక్ క్లబ్ కోశాధికారి కక్కిరెని శ్రీనివాస్, పబ్లిక్ క్లబ్ ఈసీ సభ్యులు పోలేబొయిన నర్సయ్య యాదవ్, గవ్వా కృష్ణ రెడ్డి, లయన్స్ క్లబ్ చైర్మన్ దోసపాటి గోపాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

సమాజంలో మార్పు తెచ్చే బాధ్యత బుద్ధిజీవులదే

- పీడీఎస్‌యూ అర్ధశతాబ్ది ఉత్సవాల్లో ఓయూ ప్రొఫెసర్ ఖాసీం



నవతెలంగాణ-కోదాడటౌన్

సంక్షోభంలో ఉన్న సమాజంలో కదలిక తెచ్చే ప్రధాన భూమిక బుద్ధి జీవుల పైనే ఉంటుందని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసీం అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కెఆర్ఆర్ పీడీఎస్‌యూ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ప్రపంచ చరిత్రలను అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు. జర్మనీలో మధ్యతరగతిలో పుట్టిన మావో భూస్వామ్య పెట్టుబడిదారీ విధానాలపై పోరాడారనీ స్థూలంగా వందేళ్ల ప్రపంచ చరిత్రను సూక్ష్మంగా అధ్యయనం చేశారని చెప్పారు. కదిలేందుకు కాళ్లు లేకపోయినా సంక్షోభంలో ఉన్న సమాజానికి సంభాషణగా మారిన ప్రొఫెసర్ సాయిబాబా పోరాట స్ఫూర్తిని ఉన్నతమైనదని కొనియాడారు. 1974లో చారిత్రాత్మక అవసరంగా పీడీఎస్‌యూ ఆవిర్భవించిందన్నారు. పిడిఎస్యులో ఉస్మానియా యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించి విద్యార్థి విప్లవాలకు అరుణ తారగా నిలిచిన కామ్రేడ్ జార్జి రెడ్డి ఆశయాలను సాధించాలన్నారు. శ్రీ శ్రీ చరబండ రాజు విప్లవ గేయాలను స్మరించారు. నాటి పూర్వ విద్యార్థులు రాయపూడి చిన్ని, గౌరీ శంకర్‌తో పాటు వారికి ప్రోత్సహించిన కరెంటు రామిరెడ్డి నిబద్ధత అభినందనీయమన్నారు. మరో వక్త కెఆర్ఆర్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ మాట్లాడుతూ నాటిపిడిఎస్ విద్యార్థి సంఘం గోడల మీద రాతలే జ్ఞాన నాడులుగా పనిచేశాయి అన్నారు. హైదరాబాదులో 24న జరిగే పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలన్నారు. ఈ సందర్భంగా అమరులైన పూర్వ విద్యార్థులకు నివాళు లర్పించారు. కెఆర్ఆర్ డిగ్రీ కళాశాల పీడియస్‌యు విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షులు పూర్వ విద్యార్థి రాయపూడి చిన్ని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వల్లూరి రామిరెడ్డి కే బాబురావు, కాకి భాస్కర్ ధర్మార్జున్ పందిరి నాగిరెడ్డి గంధం బంగారు ఒక వంతుల నాగార్జున ముతవరపు పాండురంగారావు పార సీతయ్య రాజేష్ పెదనాటి వెంకటేశ్వరరావు డియర్ స్వామి ఉప్పుల యుగంధర్ రెడ్డి ముప్పాని కృష్ణారెడ్డి రామ నరసయ్య హరికిషన్ రాఘవరెడ్డి పిడిఎస్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సింహాద్రి చంద్రావు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకిచ్చిన హామీలను అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎన్ రాంబాబు

నవతెలంగాణ-కోదాడరూరల్

గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎన్ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం మున్న అధ్యక్షతన ఏర్పాటుచేసిన మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమాల ద్వారా పరిష్కరించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో కార్మికులకు రావాల్సిన బకాయిలు వెంటనే కార్మికుల అకౌంట్లో వేయాలని కార్మికులకు 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం అమలు చేయాలని జీవో నెంబర్ 51



సవరించి జీవో నెంబర్ 60 ప్రకారం కార్మికులకు జీతాలు పెంచాలని వారు కోరారు .కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టినట్టుగా ఫిజికల్ గా కార్మికులకు వర్తించే విధంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సోమవంగు రాధాకృష్ణ, మధ్యాహ్న భోజన జిల్లా ఉపాధ్యక్షురాలు నర్సింగోజు గీత, గ్రామపంచాయతీ కార్మికులు బాబు, నాగేశ్వరరావు, జాఫర్, నరేష్, సైదా, రాముడు, రమణ, ఆంజనేయులు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



- కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-అర్వపల్లి

రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం చేయమని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి సొసైటీ శ్రీ ఉమామహేశ్వర స్వామి సొసైటీ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి సరేనా మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నిర్వాహకులు నిమ్మల నిరంజన్ బొల్లం సైదులు రాంప్రసాద్ సందీప్ నాగరాజు యాదగిరి గౌని సుధాకర్ నరసయ్య లింగయ్య దాసరి సోమయ్య రైతులు నాయకులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ మేరకు రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే, ధాన్యం అమ్ముకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని, తాను కూడా ఒక రైతునని రైతుల కష్టాలు తనకు తెలుసు అని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యానికి రూ.500 బోనస్‌ను అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న,అజయ్,రాంబాబు రైతులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఆనంతారం గ్రామంలో మెప్మా ఆధ్వర్యంలో మదర్ థేరిస్సా మహిళా సంఘ సమక్షంలో ధాన్యం కొనుగోలు సెంటర్‌ను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ప్రారంభించి మాట్లాడారు. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పిస్తుంది అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులకు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ శాగంటి అనసూయ రాములు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్సోజి నరేష్, జుమ్మిలాల్ ,పేరాల వీరేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్దన్, పి సుధాకర్ కౌన్సిలర్లు బత్తుల శ్రీను, పత్తేపురం సరిత, కుదరపాక శ్రీలత, లక్ష్మయ్య పాల్గొన్నారు.

అవినీతి అధికారుల గుండెల్లో గుబులు

- సంచలనం రేపిన అవినీతికి పాల్పడిన తహసీల్దార్ అరెస్టు
- పోలీసుల విచారణతో కదులుతున్న అవినీతి అధికారుల డొంక

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం పరిధిలో ధరణి పేరుతో ప్రభుత్వ భూములు అక్రమంగా బదిలాయించుకొని అక్రమాలకు పాల్పడిన ఘటన రాష్ట్రంలోనే సంచలనం కలిగించింది. గతంలో హుజూర్నగర్ తహసీల్దారుగా పనిచేసిన జయశ్రీని మరియు ధరణి ఆపరేటర్ జగదీష్‌ను అక్రమ భూముల బదలాయింపు రైతుబంధు దుర్వినియోగం విషయంలో అరెస్టు చేసి కస్టడీకి తరలించిన విషయం తెలిసిందే. తహసిల్దార్‌ను పోలీసులు అనేక కోణాల్లో విచారణ జరిపారు. ఈ విచారణతో నియోజకవర్గ పరిధిలో జరిగిన వివిధ అక్రమాలు అవినీతికి సంబంధించిన విషయాలు ఈ విచారణతో వెలుగులోకి రానున్నాయి. దీంతో నియోజకవర్గ పరిధిలో పలు మండలాల్లో అవినీతికి పాల్పడిన అధికారులు మరియు నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. అదేవిధంగా షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకాల్లో కూడా జరిగిన అవినీతి బయటికి వచ్చే అవకాశం ఉంది. హుజూర్నగర్ తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్‌తో కలిసి తహసిల్దార్ జయశ్రీ 36 ఎకరాలు 23 గుంటల భూమి అక్రమంగా జగదీష్ కుటుంబ సభ్యుల పేరు మీదుగా మార్పిడి చేశారు. ప్రభుత్వ నుండి వచ్చే రైతుబంధు డబ్బులు రూ.14 లక్షల 63 వేలు కొన్ని సంవత్సరాల పాటు స్వాహా చేయటం వెలుగులోకి వచ్చాయి. జిల్లా కలెక్టర్ పరిశీలనలో అక్రమాలు బయటపడటంతో సమగ్ర విచారణ చేయాలని ఆయన ఇప్పటికే అధికారులు ఆదేశించారు. తహసీల్దార్ జయశ్రీ హుజూర్నగర్ తాసిల్దార్ కార్యాలయంలో 2014 నుండి 2023 వరకు నాలుగు సంవత్సరాలు పాటు బాధ్యత లునిర్వహించారు. అంతకుముందు గరిడేపల్లి మండలంలో విధులు నిర్వహించారు. ఆ మండలంలో కూడా అక్రమాలు జరిగినట్లు సమాచారం.

హుజూర్నగర్ తహసిల్దార్ కార్యాలయం పరిధిలో లింగగిరి శ్రీనివాసపురం బూరుగడ్డ తదితర ప్రాంతాల్లో రాజకీయ నాయకులకు ప్రభుత్వ భూములను కట్టబెట్టినట్లు సమాచారం. విచారణ జరుగుతున్న నేపథ్యంలో అనేకమంది రాజకీయ నాయకుల్లోనూ అంతర్గతంగా అలజడి ప్రారంభమైనట్లు తెలుస్తోంది. తమ పేర్లు ఎక్కడ బయటకు వస్తాయని ఆందోళన చెందుతున్నారు. పోలీసుల విచారణలో ఈ విషయాలు వెలుగులో చూస్తున్నట్లు తెలుస్తుంది. ఒక్క హుజూర్నగర్ పరిధిలోనే కాకుండా నియోజకవర్గం పరిధిలో మేళ్లచెరువు మఠంపల్లి పాలకీడు చింతలపాలెం ప్రాంతాలలో ప్రభుత్వ భూములు ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడ పనిచేసిన అనేకమంది తహసిల్దార్లు అక్రమంగా అనేకమంది రాజకీయ నాయకులకు భూములను బాధలాయించి డిజిటల్ పాస్ పుస్తకాలు



అందజేసిన ఆరోపణలు ఉన్నాయి. మేళ్ల చెరువు మండలంలో భూముల అక్రమంగా మార్పు చేశారని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు వెళ్లాయి. అదేవిధంగా చింతలపాలెం మండలంలో కూడా రాజకీయ నాయకులకు ప్రభుత్వ భూములను అటవీభూములను కట్టబెట్టారని ఆరోపణలు ఆయా రెవెన్యూ అధికారులపై వచ్చాయి. ఈ విషయాలన్నింటిపై ప్రత్యేక బృందంతో దర్యాప్తు చేసినట్లయితే నిజానిజాలు వెలికి వచ్చే అవకాశం ఉన్నాయి ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు నాలుగు రోజులు తూతూ మంత్రంగా విచారణ చేయటం అటు తర్వాత మరిచిపోవటం ఇది అధికారులకు ఆనవాయితీగా మారింది. ఆ విధంగా కాకుండా ప్రభుత్వ భూములు పరిరక్షణకై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోకపోయినట్లయితే ఎక్కడ ప్రభుత్వ భూమి మిగిలే అవకాశం ఉండదు. ఈ విషయంలో ప్రభుత్వం చిత్త శుద్ధితో విచారణ జరిపించి భూముల పరిరక్షణకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్,డైరెక్టర్ల నియామకం

నవతెలంగాణ-బొమ్మలరామారం

భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని నియామకం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం.రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు.మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా భువనగిరి మండల పరిధిలోని బొల్లెపల్లికి చెందిన కనుకుంట్ల రేఖ బాబురావు,వైస్‌చైర్మెన్‌గా బొమ్మల రామారం మండలానికి చెందిన బైసురాజేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా మర్యాల గ్రామానికి చెందిన దేశెట్టి చంద్రశేఖర్‌ను ,పిల్లిగుండ్ల తండా గ్రామానికి చెందిన ధీరావత్ శ్రీనును నియమించారు.





వెలకట్టలేని స్నేహం....విలువైన బాల్య నేస్తం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

వెలకట్టలేనిది స్నేహమని బాల్యకాలంలో గడిపిన కాలం అమూల్యమైనదని ఆ పాఠశాల రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పుండరీకం అన్నారు. ఆదివారం మండలంలోని చందుపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 బ్యాచ్ కి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.పూర్వ అధ్యాపకులు మాట్లాడుతూ అందరు కలిసి బాల్య స్నేహ గుర్తులను నెమరేసుకుంటూ తోటి వారికి సహాయం చేయాలన్నారు.భవిష్యత్‌లో బాల్యస్నేహితులకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామని సమావేశంలో తీర్మానించుకున్నారు. ఈ సమ్మేళనంలో పూర్వ అధ్యాపకులు పిసాటి యాదిరెడ్డి, గణితం ఆచార్యులు అనంతుల బుచ్చిరెడ్డి, సోషల్ మాస్టర్ సదానంద, సామాన్య శాస్త్రం టీచర్ ప్రవీణ్‌కుమార్,పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



డీఎస్సీ-2024 లో స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించిన గంధమల్ల తిలక్, ఆలేరు మున్సిపాలిటీలోని కంప్యూటర్ ఆపరేటర్‌గా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్న ఎండీ జైనొద్దీన్‌లని, మండల కేంద్రంలో ఆదివారం ఆలేరు ప్రభుత్వ స్కూల్‌లో పూర్వ విద్యార్థులు (2001-02) ఎస్ఎస్సీ బ్యాచ్ ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పంతం కృష్ణ, చింతకింది శివకిరణ్, పేరపు సిద్దులు, ఎండీ హకీమ్, మాదాసు వేణుగోపాల్, కళ్లెం జితేందర్, కస్తూరి శివకుమార్, నజీర్, సోప్పోజు వెంకటాచారి, మల్యాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నాగరాజుకు సేవా పురస్కార అవార్డు ప్రదానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన రావుల నాగరాజు గురుస్వామికి మహా శాస్త్ర సేవ ట్రస్ట్ చైర్మెన్ రాజుగౌడ్ సేవ పురస్కార అవార్డును ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవలను గుర్తించి ప్రత్యేకంగా అభినందించి అవార్డును అందించిన ఒదుకు ట్రస్ట్ చైర్మెన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నాగరాజుకు సేవా పురస్కార అవార్డు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

దళారుల పాలయ్యాక ధాన్యం కొంటారా?

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాలలో రైతులు వరి ధాన్యం పండించినప్పటికీ, ప్రభుత్వం కొనుగోలు కేంద్రం చేపట్టకపోవడం వల్ల, రైతుల శ్రమ దళారుల పాలయినంక ధాన్యం కొనుగోలు చేస్తారా అని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి బెజాడికుమార్ ప్రభుత్వాన్ని విమర్శించారు.రైతుల పండించిన వారి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరుతూ ఆలేరు మండలకేంద్రంలో ఆదివారం సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో అఖిల భారత రైతు కూలీ సంఘం సమావేశం చిరబోయిన రాజయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు తమ్ముడి అంజయ్య ,సహాయ కార్యదర్శి పిన్నపు రాఘవరెడ్డి, జిల్లా నాయకులు బర్మ బాబు, కొమ్మిడి గోపాల్‌రెడ్డి, వంగల నర్సింహారెడ్డి, చిరబోయిన కొమురయ్య, కర్రె బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపు సీపీఐ(ఎం) మున్సిపల్ పట్టణ మహాసభ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ఈనెల 22న పోచంపల్లి పట్టణంలో సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆ పార్టీ మున్సిపల్ పట్టణ మహాసభ నిర్వహించనున్నట్టు ఆ పార్టీ పట్టణ కార్యదర్శి కోడెబాలనర్సింహ తెలిపారు.ఆదివారం ఆ పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నాయకులు బుగ్గల లక్ష్మయ్య, వద్దేపల్లి యాదగిరి, అనిల్‌రెడ్డి, సత్యనారాయణ, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

మండలంలోని బూరెల గ్రామానికి చెందిన కోరుకుప్పల సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి పీఏసీఎస్ బ్యాంకు తరపున రూ.10వేల ఆర్థికసాయాన్ని ఆ బ్యాంకు చైర్మెన్ జిల్లాల శేఖర్‌రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీఈఓ యాస కిరణ్‌రెడ్డి, డైరెక్టర్ పుట్టనిర్మలనర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య, నాయకులు భాషబోయిన పాపయ్య, ఎండిమౌలానా,ఎరుకల స్వామితదితరులు పాల్గొన్నారు.

రైతాంగాన్ని మోసం చేసిన కాంగ్రెస్

నవతెలంగాణ-రాజపేట

రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని మరో సారి మోసం చేసిందని ప్రజా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెంట రమేష్ ఆరోపించారు.ఆదివారం ఆయన మండలకేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో విఫల మైందన్నారు. మంత్రి తుమ్మలనాగేశ్వరరావు వానాకాలం పంటకు రైతు భరోసా లేదనడం బాధాకరమన్నారు.మంత్రి ప్రకటనను ఖండిస్తూ రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం ధర్నాలు చేయాలని పిలుపునిచ్చారు.

విద్యుద్ఘాతంతో మహిళా రైతు మృతి

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో విద్యుద్ఘాతంతో మహిళా రైతు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై పి.మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన ఆవుల పద్మ (56) ఆదివారం తెల్లవారుజామున తన పొలం దగ్గరికి వెళుతుండగా గ్రామానికి చెందిన అశోక్‌బావి వద్ద శనివారం రాత్రి పిడుగుపాటుతో విద్యుత్ వైర్లు తెగి నేలపై పడి ఉండడంతో గమనించని పద్మ వాటిని తొక్కడంతో ఒక్కసారిగా విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది.గ్రామస్తులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు.మృతురాలి కుమారుడు ఆవుల లింగస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వేములవాడలో శ్రీ శివరామకృష్ణ భజన మండలి భజన

- అభినందించి సత్కరించిన రాజయ్య

నవతెలంగాణ-రాజపేట

రాజపేటలోని 50 సంవత్సరాల చరిత్ర గల శ్రీ శివరామకృష్ణ భజన మండలి బృందం ఆదివారం వేములవాడలో భజన సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ శివరామకృష్ణ భజన మండలి వ్యవస్థాపకులు వేల్పుల పెద్ది రాజయ్య భజన మండలి 60వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వేములవాడలో నిర్వహించిన భజన కార్యక్రమంలో రాజపేట భజన మండలి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, మార్త జగదీశ్వర్, సోమసాని రాజమల్లయ్య, బిర్రు శ్రీనివాసులు, సోమసాని చంద్రం, బెజుగం లింగం మూర్తి, పెద్ది సంతోష్, బెజుగం శ్రీనివాసులు, నంగునూరు సోమయ్య, డాక్టర్ బోగ జ్ఞానేందర్, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేల్పుల రాజయ్య మాట్లాడుతూ రాజపేట శ్రీ శివరామకృష్ణ భజన మండలి ఆదర్శంగా నిలుస్తుందని, భక్తి, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో మార్గదర్శకంగా ఉన్నారన్నారు. ప్రత్యేక జ్ఞాపకతో సత్కరించి అభినందించారు.

బీఆర్ఎస్ నాయకుడు మిట్ట వెంకటయ్యకు పరామర్శ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

బీఆర్ఎస్ జిల్లా నాయకులు మిట్ట వెంకటయ్య మాతృమూర్తి ఇటీవల మృతిచెందగా ఆయన్ను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ ఆదివారం పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎరుకల హేమేందర్‌గౌడ్, గుల్లపల్లి భరత్‌గౌడ్,చీర శ్రీశైలం, గుడ్ల నరేష్,బీఆర్ఎస్ నాయకులు కోల వెంకటేశ్ పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) పోరాట ఫలింగానే ..

బునాదిగాని కాలువకు నిధుల కేటాయింపు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-మోటకొండూర్

బునాదిగాని కాలువకు నిధుల కేటాయింపు సీపీఐ(ఎం) పోరాట ఫలితమేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ తెలియజేశారు. ఆదివారం మోటకొండూరు మండల మూడవ మహాసభ స్థానిక మహాలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో కొల్లూరు ఆంజనేయులు, కాలియ గోపాల్‌ల అధ్యక్షతన నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బునాదిగాని కాలువ 2006లో ప్రారంభమై నేటికి కాలువ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, కాలువ పనులను ప్రారంభించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామని తెలిపారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం, కలెక్టరేట్ ముందు 48 గంటల ధర్నా, అడ్డగూడూరు నుండి కలెక్టరేట్ వరకు బైక్‌ర్యాలీ నిర్వహించామని, ఇలా అనేక పోరాటాలు నిర్వహించామని పేర్కొన్నారు.పోరాటాల ఫలితంగా ప్రభుత్వం 266 కోట్లా 65 లక్షలు కేటాయించిందని తెలియజేశారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక ధానాలకు నిరసనగా పోరాటాలు నిర్వహించాలని పార్టీసభ్యులకు పిలుపునిచ్చారు.నూతన మండలాల ఏర్పాట్లు భాగంగా చేసిన మోటకొండూరు మండలానికి కనీసం 8 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వ కార్యాలయాలు లేకుండా అధికారులు ప్రయివేట్ కార్యాలయాల్లో పరిపాలన సాగిస్తున్నారని మండలానికి కావాల్సిన కనీస



సౌకర్యాలు వెంటనే ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు, సిర్పంగి స్వామి, పీఎస్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపెల్లి ముత్యాలు, దేశపాక రవి, మండల కమిటీ సభ్యులువడ్డే పోయిన మహేందర్, కొల్లూరి రమేష్, కార్యగోపాల్, కొల్లూరు సుధాకర్, దుంప సుదర్శన్, చీరాల ఉపేందర్, అనిల్, కొల్లూరు శ్రీహరి, లక్ష్మి, సువర్ణ, చంద్రకళ, సుగుణ, విజయ్, వసంత, నాగరాజు, నరసింహ, మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రైతు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం



- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రైతు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం ఆలేరు వ్యవసాయ మార్కెట్, కొలనుపాక , మదనపల్లి గ్రామాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెబిణ్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డితో కలిసి ధాన్యం కొనుగోలుకేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని దళారులకు అమ్మవద్దన్నారు.రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందన్నారు.జిల్లావ్యాప్తంగా ఐకేపీ, పీఏసీఎస్, ఇతర సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలుకు 370 సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో 223 సెంటర్లు దొడ్డు వడ్లకు, 47 సన్నాలకు కేటాయించడం జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా మండలానికి నాలుగు చొప్పున సన్నాలకు కొనుగోలుకు సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు.ప్రభుత్వం ముందుగా చెప్పినట్టుగానే 500 చొప్పున బోనస్ క్వింటాలకు అందజేస్తామన్నారు. రైతులు ధాన్యం అమ్మిన మూడు రోజులలోనే రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తామన్నారు. జిల్లావ్యాప్తంగా 30 లక్షల గన్ని బ్యాగుల అందుబాటులో ఉంచామన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, వైస్‌చైర్మెన్ పచ్చిమట్ల మదార్, పీఏసీఎస్ చైర్మెన్ మొగలగాని మల్లేశం,వైస్ చైర్మెన్ చింతకింది చంద్రకళ మురహరి, మార్కెట్ సెక్రెటరీ వి పద్మజ, అసిస్టెంట్ సెక్రెటరీ సీహెచ్.దివ్య, పీఏసీఎస్ సీఈఓ ఇందూరి వెంకట్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మార్కెట్ సూపర్వైజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని కలిసిన రేషన్ డీలర్లు

నవతెలంగాణ భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా రేషన్ డీలర్ అధ్యక్షులు ఎలగల రాజన్న ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల ప్రధాన కార్యదర్శి కందుల శంకరును కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన్ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రేషన్ డీలర్ ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్‌గౌడ్, భువనగిరి మండల అధ్యక్షుడు గంగాదేవి మహేష్, నాయకులు గుండాల యుగంధర్, శివ, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



అమృతరావుకు ఘననివాళి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్ మామ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగ, దశదినకర్మ జిల్లెలి గూడలోని స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో నిర్వహించారు.మృతుని చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్, డాక్టర్ విజయకుమారి, ఆలేరు మండల మాజీ కోఆప్షన్ సభ్యులు మహ్మద్‌గౌస్, రాఘవాపురం గ్రామ మాజీ సర్పంచ్ బక్క రాంప్రసాద్ ,ఆలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పల్లె సంతోష్‌గౌడ్,కొల్లూరు మాజీఎంపీటీసీ కోటగిరి ఆంజనేయులు ,కొల్లూరి స్వామి, ఎదుళ్ల సురేందర్ రెడ్డి, కాయితి నరసింహారెడ్డి, మందుల కృష్ణ,గోలనుకొండ రవి, ప్రఫుల్ చంద్ర ఇతరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం రైతుబంధు ఇవ్వకపోవడం సిగ్గుచేటు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వం కాలం కష్టం చేసే రైతులకు రైతుబంధు ఇవ్వకపోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్‌గౌడ్, మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో ఆదివారం బస్టాండ్ ఆవరణలో ప్రభుత్వం వెంటనే రైతులకు రైతుబంధు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఎకరానికి రూ.15 వేల రైతు భరోసా ఇస్తామని మోసపూరిత హామీలు ఇచ్చిరైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగట్టాలన్నారు. ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని, పెట్టుబడి సహాయం అందించాలని సూచించారు.రుణమాఫీ పై రేషన్ కార్డు, ఐటీ, ఇతర నిబంధనలను తొలగించాలని కోరారు. కాంగ్రెస్ మోసపూరిత 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టే రోజులు తొందరలోనే ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ చింతకింది చంద్రకళ, మార్కెట్ మాజీ వైస్‌చైర్మెన్ గాదెపాక నాగరాజు, మురహరి, మాజీ ఎంపీపీ కసగల అనసూయ, మాజీ వైస్ఎంపీపీ కోరుకోకుల కిష్టయ్య, కొలనుపాక ,గుండ్లగూడెంమాజీ సర్పంచులు ఆరుట్ల లక్ష్మి ప్రసాద్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, కౌన్సిలర్ బేతి రాములు, నాయకులు జూకంటి ఉప్పలయ్య, పత్తి వెంకటేష్, గాదెపాక నాగరాజు,పూల శ్రవణ్, మోర్తల రమణారెడ్డి, దయ్యాల సంపత్, మోర్తల సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: ఖరీఫ్ సీజన్ పూర్తి కావస్తున్న, ఇప్పటికీ, రైతు భరోసా అందక రైతులు ఎదురు చూస్తున్నారని, వెంటనే రైతు భరోసా రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భువనగిరి చౌరస్తాలో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేశం,బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ కందాల భూపాల్‌రెడ్డి శ్రీనివాస్, రావుల శేఖర్ రెడ్డి, బత్తుల శ్రీశైలం,కిరణ్, రామచంద్రారెడ్డి, కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, పెద్దలచక్రపాణి,దేవరాయకుమార్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం: మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, సింగిల్ విండోచైర్మెన్ గూదె బాలనర్సయ్య మాట్లాడారు.అమలుకు సాధ్యం కానీ మోసపూరితమైన హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కుషాంగుల సత్యనారాయణ,రామకృష్ణ, గొడుగు చంద్రమౌళి, మన్నె శ్రీధర్, వెంకటేష్‌గౌడ్, మల్లారెడ్డి, నవీన్‌గౌడ్, పాచ్చనాయక్,కట్టశ్రీకాంత్,బోనకూర మల్లేష్, జూపల్లి భారత్,రమేష్,శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి, బండి మహేష్, ఉపేందర్, సత్తిరెడ్డి తదితరులు నాయకులు పాల్గొన్నారు.


ఆలేరులో...

యాదగిరిగుట్ట : దొంగ హామీలతో ప్రజలను మభ్యపెట్టి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రే వెంకటయ్య ఆరోపించారు.పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది రవీందర్ గౌడ్,యాదగిరిగుట్ట మున్సిపల్ వైస్‌చైర్మెన్ కాటమరాజు, యాదగిరిగుట్ట


భువనగిరిలో...

బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పాపట్ల నరహరి,యాదగిరిగుట్ట మున్సిపల్ మూడో వార్డు సభ్యుడు బూడిద సురేందర్,పదో వార్డ్ మున్సిపల్ సభ్యుడు మున్సిపల్ ఆవులసాయి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరుఎం : మండలకేంద్రంలోని మోత్కూర్-భువనగిరి ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, పార్టీ మండలఅధ్యక్షులు బీసు చందర్‌గౌడ్, మోత్కూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కొంతం యాకుబ్‌రెడ్డి, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, మండల నాయకులు యాసకవిత, భాషబోయిన ఉప్పలయ్య, లగ్గాని రమేష్‌గౌడ్, కాలే మల్లేష్, పంజాలవెంకటేష్, దేవరపల్లి ప్రవీణ్‌రెడ్డి, చుంచునాగరాజు, ఎలగందుల విజయ్‌కుమార్, కోరే వెంకన్న, నాతి రాజు బూడిది స్వామి తదితరులు పాల్గొన్నారు.

రాజపేట: మండలకేంద్రంలోని మహాత్మాగాంధీ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరమలేశ్, అధ్యక్షులు బెడిద వీరేశం, తాజా మాజీ జెడ్పీటీసీ చామకూర గోపాల్‌గౌడ్, మాజీ సర్పంచి మధుసూదన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ కాకలఉపేందర్, తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్, గుంటికృష్ణ, లక్ష్మణ్ నాయక్, దేవ్లానాయక్, కరీం, పుల్లయ్య, గుర్రం నరసింహులు, రామిండ్ల నరేందర్,బిల్ల కుదురురాజు, కార్తీక్, నేరోళ్ల మల్లేష్, బాలరాజు, చెరుకు కనకయ్య, గుర్రంబాబు, గొల్లలరవి, భగత్ సింగ్, తాడూరి రవి, తుంగ అక్షయ్,గంధమల్ల సురేష్, వరిమడ్ల బాలకృష్ణ, పాల్గొన్నారు. .

భువనగిరికలెక్టరేట్ : రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం, భువనగిరి పట్టణ కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.బీఆర్ఎస్ మండల పట్టణ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కేంద్రంలో రైతు భరోసా వానకాలం పంట ఎకరానికి రూ 15.000 ఇవ్వాలని రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్


చౌటుప్పల్‌లో...

మాట్లాడుతూ కాంగ్రెస్ అమలు కాని హామీలు చెప్పే అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, సింగల్ వెండో చైర్మెన్ నోములపరమేశ్వర్‌రెడ్డి, మాజీఎంపీపీ అతికం లక్ష్మి నారాయణగౌడ్, మాజీ సింగిల్‌విండో చైర్మెన్ ఎడ్లసత్తిరెడ్డి, పార్టీ మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు నీల ఓంప్రకాష్ గౌడ్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, కుషంగలరాజు, పుట్ట వీరేష్‌యాదవ్, మహిళా నాయకులు సిద్దులపద్మ, పట్టణ మహిళా అధ్య క్షులు రత్నపురం పద్మ, కాటేకే జంగయ్యయాదవ్, కడమంచి ప్రభాకర్, నోముల మహేందర్‌రెడ్డి, కంకలకిష్టయ్య,ఎల్లాంల బాల్లమల్లేష్ యాదవ్, సింగిరెడ్డి నర్సిరెడ్డి, హనుమాగంటి వెంకటేష్ , ముల్లె నాగేంద్ర బాబు, పోలె ప్రవీణ్, భాస్కర్‌నాయక్, రాసాల మల్లేష్‌యాదవ్, తుమ్మల పాండు పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: రైతులకు పెట్టుబడి సాయం వెంటనే విడుదల చేయాలని,రైతులందరికీ రుణమాఫీ వర్తింపచేయాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు నర్రి నర్సింహ, సూరి యాదయ్యగౌడ్,జక్కిడి ధనవంతురెడ్డి,శివరాత్రి విద్యాసాగర్,తెలంగాణభిక్షం,కట్టెల భిక్షపతి,జక్కర్తి పాపయ్య,మైల యాదిరెడ్డి,పాండురంగ నాయక్,బొడ్డుపల్లి గలయ్య,గడ్డం పెంటయ్య,జక్కిడి యాదిరెడ్డి, శ్రీరాముల నర్సింహ,నలపరాజు రమేష్, రాసాల వెంకటేష్,బోయ శ్రీరామ్,చందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్: చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మెన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, నాయకులు గుండెబోయిన వెంకటేష్‌యాదవ్, చిన్నం బాలరాజు, తాడూరి పరమేష్, ఉడుగు మల్లేశ్‌గౌడ్, తొర్పునూరి నర్సింహాగౌడ్, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, దుబ్బాక ఆకాశ్‌రెడ్డి, గంగదేవి రమేశ్, రమణగోని రఘు, బాతరాజు యాదయ్య, మునుకుంట్ల నర్సింహాగౌడ్, బండి నర్సింహా, శ్రీకాంత్, శేఖర్, ఎట్టయ్య పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లిలో...

అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు ప్రకటించే వరకు పోరాటం ఆగదు

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట-కొమ్మాయిగూడెం, సిరిపురం గ్రామాల పరిధిలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ పెట్టే నిర్ణయాన్ని యాజమాన్యం వెంటనే రద్దు చేస్తున్నట్లు ప్రకటించేంతవరకు పోరాటం ఆగదని ఏఐటీ యూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ స్పష్టం చేశారు. మండలకేంద్రంలో ఆదివారం అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ పెట్టే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కొమ్మాయిగూడెం లారీ, ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కొమ్మాయిగూడెం నుండి రామన్నపేట వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, కంపెనీ ప్రధాన గేటు వద్ద నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ అంబుజా సిమెంటు ఫ్యాక్టరీ వల్ల అన్ని రకాలుగా, ప్రజలందరికి నష్టమే తప్ప ప్రయోజనం లేదన్నారు. రైతులు పండించే వరి, పత్తి లాంటి పంటలకు, దుమ్ము, ధూళి వల్ల పెట్టిన పెట్టుబడి కూడ వచ్చే పరిస్థితి ఉండదన్నారు.పంట కూడా పూర్తిగా నష్టాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు.ప్రధానంగా సిమెంటు ఫ్యాక్టరీ ద్వారా వచ్చే పొగ, యాష్‌పౌడర్ గాలిలో కలుస్తుందన్నారు. వాయు కాలుష్యం ఏర్పడి, శ్వాసకోశ వ్యాధులు వస్తాయని, ఇప్పుడున్న కల్తీ వస్తువులతో తినే తిండి, నీరు కలుషితం అయ్యి రకరకాల రోగాలబారిన పడతారన్నారు.ఈ నెల 23న జరిగే ప్రజాభిప్రాయ సేకరణలో ఫ్యాక్టరీ యాజమాన్యం స్థాపనను నిలిపి వేస్తున్నామని ప్రకటన చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నర్సింహ,సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బత్తుల సత్యం, ప్రధాన కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, నాయకులు బుర్ర శ్రీశైలం, బాలగోని గణేష్, కందుకూరి దుర్యోదన్ రేపాక రమేష్, తీర్పల ఐలయ్య, గోపగోని సహదేవ, పి.లింగస్వామి, గోలి అంజయ్య, పొట్టచెరువు లింగయ్య ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకిటి శ్రీను, కార్యదర్శి దగ్గుల నవీన్, మోటే నరేష్, గోపగోని భాస్కర్, బెల్లి మృత్యుంజయ్, జాల లింగస్వామి, జాల జంగయ్య, గోలి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.





ధర్మభిక్షం సేవలు ప్రశంసనీయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నల్లగొండ పార్లమెంటు సభ్యుడిగా, గీత పనివారల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులుగా, అమరజీవి బొమ్మగాని ధర్మభిక్షం సేవలు ప్రశంసనీయమని ఆలేరు కలుగీతపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఘనగాని శంకర్‌గౌడ్ అన్నారు. ఆలేరు మండలకేంద్రంలో ఆదివారం మాజీ పార్లమెంట్ సభ్యులు ధర్మభిక్షం విగ్రహావిష్కరణ గౌడ సంఘం వద్ద నిర్వహించారు. గీత పని వారి సంఘం జిల్లా నాయకులు ఆయిల్ సత్తయ్య,గీత పనివారి సంఘం రాష్ట్ర గోదా శ్రీరాములు పాల్గొని విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మొరిగాడి బొందయ్య , దుడల చంద్రమౌళి, మొరిగాడి మహేష్, గనగాని కిష్టయ్య,మొరిగాడి బాలరాజు ,సీస సత్తయ్య, పులిపలుపుల మహేష్, జనగాం మహేష్, బలగాని సత్యనారాయణ, గీతపనివారల సంఘం జిల్లా అధ్యక్షులు చాపలఅంజయ్య, దూడల లింగం, సిపిఐ నాయకులు చెక్క వెంకటేష్ చౌడబోయిన కనకయ్య, కొల్లూరి రాజయ్య, చౌడబోయిన పరశురాములు, గుట్టిపాముల శ్రీనివాసరాజ్, తెడ్డుఆంజనేయులు, ఓదయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదు సర్వీసు సెంటర్ ఏర్పాటు

నవతెలంగాణ-సూర్యాపేట

2025 మార్చ్‌లో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అర్హత గల ఉపాధ్యాయ, అధ్యాపకులు ఓటర్లుగా నమోదు చేసుకోవడం కోసం సర్వీస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని టిపియుయస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వతం సంధ్యారాణి, యామా రమేశ్‌లు తెలిపారు. ఆదివారం స్థానిక ఈద్గా రోడ్డులోని స్వాతి డిజిటల్ సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ యం యల్ సీ ఓటర్ నమోదు సర్వీస్ కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఓటరు నమోదుకు చివరి తేది నవంబర్ 6 అని తెలిపారు. తపస్ కార్యకర్తలను ప్రత్యక్షంగా కలిసి కానీ, కావలసిన ధ్రువపత్రాలను, సమాచారాన్ని 9010802625 నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపడం ద్వారా కానీ ఓటర్‌గా నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి హరి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బైరు తిరుమలేష్, బొలిశెట్టి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బట్టిపల్లి సాయికుమార్, అత్మకూర్ (యస్) మండల ప్రధాన కార్యదర్శి జూలకంటి వెంకట రెడ్డి పాల్గొన్నారు.

పోతుగంటికి ప్రపంచ బుక్స్ ఆఫ్ రికార్డు పురస్కారం

సూర్యాపేట: సూర్యాపేట పట్టణానికి చెందిన కవి, రచయిత, సామాజిక కార్యకర్త డా. పోతుగంటి వీరాచారి ప్రపంచ బుక్స్ ఆఫ్ రికార్డు పురస్కార పత్రాన్ని అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో 28 ప్రపంచ రికార్డులు సాధించిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ వేదిక ఆధ్వర్యంలో19, 20 తేదీలలో బుద్దాల కన్వెన్షన్‌లో జరిగిన 24 గంటల 24 నిమిషాల 24 సెకండ్ల నాన్ స్టాప్ కార్యక్రమంలో వీరాచారి పాల్గొని కవిత గానం చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రపంచ సాహితీ కళా జాతర పేరుతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో వీరాచారిని అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, జాతీయ కార్యదర్శి డాక్టర్ పార్థసారథి ల చేతుల మీదుగా ప్రపంచ బుక్స్ ఆఫ్ రికార్డు పురస్కార పత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా.మాడుగుల జార్జ్ కుమార్, శివరాత్రి వెంకన్న, చిట్యాల ఉపేందర్, ఎడ్ల సత్యవతి పాల్గొన్నారు.

కార్పొరేట్లకు భజన చేస్తున్న కేంద్రం ప్రభుత్వం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు భజన చేస్తూ కార్మిక హక్కులు కాలరాస్తుందని, కేంద్ర ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారంలో పట్టణంలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో సీపీఐ(ఎం) 8వ పట్టణ మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ లైంగికదాడి కేసులో జైల్‌లో ఉన్న డేరా బాబాను హర్యానా ఎన్నికలు జరుగుతున్న సమయంలో పెరోల్‌పై బయటికి పంపి ప్రచారంలో వాడుకుంటున్నారని విమర్శించారు.ఒక కుటుంబంపై దాడి చేసి గర్భవతిగా ఉన్న మహిళపై లైంగిక దాడి చేసిన దుండగులకు గుజరాత్ ప్రభుత్వం క్షమాభిక్ష పెట్టడం, అలాంటి వారికి బీజేపీ నేతలు వంత పాడడంపై అగ్రహం వ్యక్తం చేశారు.ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు 18 శాతం తగ్గితే భారతదేశంలో మాత్రం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించడం లేదని విమర్శించారు.నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యులకు భారంగా మారుతున్నాయని చెప్పారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసేలా కృషి చేయాలని కోరారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వదిలిపెట్టి పరస్పరం విమర్శలు చేసుకోవడంతోనే కాలమెళ్లదీస్తున్నారని విమర్శించారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పేదల కడుపులు కొడుతూ పెద్దల పొట్టలు నింపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.



బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక వ్యతిరేక చట్టాల అమలు చేస్తుందని, ఇది ఇలాగే కొనసాగితే బంగ్లాదేశ్ పరిస్థితి భారతదేశంలో ఏర్పడే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ దోపిడీని పేద ప్రజలు కొంతవరకు మాత్రమే సహిస్తారని సహనం నశించినప్పుడు ఎంతటి వారినైనా ఎదిరించేందుకు వెనుకాడరన్నారు.మహాసభల ప్రారంభానికి ముందు పార్టీ జెండాను సీనియర్ నాయకులు కుంభం కృష్ణారెడ్డి ఆవిష్కరించారు.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా సీనియర్ నాయకులు ఉట్కూరు నారాయణరెడ్డి పాల్గొని మాట్లాడారు.పట్టణ కార్యదర్శి ఎండి సలీం మూడేండ్ల పాటు జరిగిన కార్యక్రమాలను కార్యదర్శికి నివేదిక పెట్టి సభ్యులచర్చ అనంతరం ఆమోదింపచేశారు.జిల్లా కమిటీ సభ్యులు దండంపల్లి సత్తయ్య ,తుమ్మల పద్మ గాదే నరసింహ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు.మహాసభల ప్రారంభం ముందు అఖిల భారత కార్యదర్శి సీతారాంఏచూరి, బుద్ధదేవ్ భట్టాచార్య, అనంతరామశర్మ, ప్రొఫెసర్ సాయిబాబా తదితర అమరవీరులకు సంతాపం వ్యక్తం చేశారు.అనంతరం 19 మందితో నూతన కమిటీని, పట్టణ కార్యదర్శిగా దండెంపల్లి సత్తయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, తుమ్మల పద్మ, పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి,అద్దంకి నరసింహ, దండంపల్లి సరోజ, గాదె నరసింహ, పాక లింగయ్య, మైల యాదయ్య, పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, భూతం అరుణ, మారగోని నగేష్, ఊట్కూరి మధుసూదన్‌రెడ్డి,ఆకిటి లింగమ్మ, గుండాల నరేష్, గంజినాగరాజు, సలివోజు సైదాచారి, కోట్ల అశోక్‌రెడ్డి ,ఎగ్బాల్ సాజిద్, కందుల అశోక్, శాఖ కార్యదర్శులు కారంపూడి రాము, సీతా వెంకటయ్య, దండెంపల్లి దశరథ, పనస చంద్రయ్య, కుంభం లక్ష్మమ్మ, రుద్రాక్షి రామచంద్రు, కోటసైదులు, మేడిశెట్టి లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు జాతీయ అవార్డులు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



మున్సిపల్ కేంద్రంలో పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు 2023 24 ఆర్థిక సంవత్సరానికి రెండు జాతీయ.అవార్డులు శనివారం లక్నోలో జరిగిన జాతీయ కోపరేటివ్ బ్యాంకుల సమ్మేళనంలో నిర్వాహకులు ప్రాటియర్స్ ముంబై వారు చైర్మన్ తడక రమేష్,సీఈవో సీత శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 15 ఏండ్ల పోచంపల్లి బ్యాంకుకు వరుసగా జాతి అవార్డులు రావడం చాలా సంతోషకరమన్నారు ఖాతాదారులు బ్యాంకుపై కనబరుస్తున్న నమ్మకాన్ని నిలుపుటకు టెక్నాలజీలు సేవలు ఖాతాదాలకు అందుబాటులోకి తీసుకురావడం, 10 బ్రాంచ్‌ల ద్వారా లక్షమంది ఖాతాదారులకు ఏర్పడిన నమ్మకం బ్యాంకు సేవలందజేయనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం, ఆదిశంకర్, సురేపల్లి రమేష్, కర్నాటి భార్గవి, గుండుకావ్య, సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు

డబ్బులు కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- అమరవీరుల స్థూపం వద్ద కార్మికుల నిరసన



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎఫ్సిఐ కో-ఆపరేటివ్ సొసైటీలో హమాలీ కార్మికుల డబ్బులను కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలని శివ వెంకట సాయి ఎఫ్‌సిఐ గోదాం లేబర్ వర్కర్స్ యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షులు ధనావత్ చిన్న పాండు ప్రధాన కార్యదర్శి పాంచాలి నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద నిరసన తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కో-ఆపరేటివ్ సొసైటీ అధికారులతో యూనియన్ నాయకులు కుమ్మక్కై ఫోర్జరీ సంతకాలతో మూడు కోట్ల రూపాయలు 17 ఎకరాల భూమిని కాజేచేశారని ఆరోపించారు. వారిపై చట్టరీతే చర్య తీసుకొని హమాలీ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై గతంలో అనేకసార్లు జిల్లా కలెక్టర్కు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. సమగ్ర విచారణ జరిపి కాజేసిన డబ్బులను రికవరీ చేసి కార్మికులకు అందించి న్యాయం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు బాలు నాయక్, పాండు, సేవా, చంద్రయ్య, జాను, బబ్లు, మహేశ్వరావు, వెంకటేశ్వర్లు, హేమ తదితరులు పాల్గొన్నారు

పల్లెవెలుగు బస్సు రాకతో హర్షం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



కృష్ణ పట్టె గ్రామాలకు ఆగిపోయిన పల్లెవెలుగు బస్సు మల్లి పునరుద్ధరించడంతో ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కెసిఆర్ పాలనలో గిరిజన ప్రాంతానికి ఉన్న బస్సు సౌకర్యాన్ని నిలిపివేశారని అన్నారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్‌ల చొరవతో మాకు మళ్ళీ తిరిగి బస్సు సౌకర్యం కల్పించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

3న బీసీ చైతన్యసదస్సు



నవతెలంగాణ-మిర్యాలగూడ

నవంబర్ 3న మిర్యాలగూడలో జరుగనున్న బీసీ చైతన్య సదస్సును విజయవంతం చేయాలని బీసీ జెఏసి కోరింది. ఆదివారం మిర్యాలగూడ బీసీ భవన్‌లో జెఏసి నాయకులు కోల సైదులు ముదిరాజ్ అధ్యక్షతన బీసీ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెఏసి నాయకులు కోల సైదులు, మారం శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, రాపోలు పరమేశ్, చిలుమరి కృష్ణయ్య నాగార్జున చారి, బంటు సైదులు, పొదిల శ్రీనివాస్, తిరుమలగిరి అశోక్‌లు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో బీసీ వాటా బీసీ లకు దక్కాలన్నారు. ఈ సమావేశానికి శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న, ఆర్.కృష్ణయ్య, నేతి విద్యాసాగర్, జాజుల శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు మేకపోతుల నరేందర్ గౌడ్, తదితరులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుప్పాల సత్యం సార్, దాసరాజు జయరాజు, బంటు కవిత, సత్యనారాయణ, నల్లగంతులు నాగభూషణం, పొదిల సైదులు, మహేష్ గౌడ్, మురళి యాదవ్, జూలకంటి సత్యం, నేతి సత్యనారాయణ, పున్న రాములు, ఈశ్వర చారి, చిలకల మురళి, చల్ల సోమలింగం, సైదులు, రాములు, సరిత, సైదమ్మ, దుర్గమ్మ చెమట యాదయ్య, రజక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాదిగల ధర్మయుద్ధ సదస్సును జయప్రదం చేయండి

- 29 న మందకృష్ణ మాదిగ రాక

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి కమిటీ పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ ఈనెల 29న జిల్లా కేంద్రంలో జరుగు మాదిగల ధర్మయుద్ధ ఉమ్మడి నల్లగొండ జిల్లా సదస్సు జయప్రదం చేయాలని ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు కందుకూరి సోమన్న మాదిగ పిలుపునిచ్చారు.ఆదివారం స్థానిక అంబేద్కర్‌భవన్‌లో ఉమ్మడి నల్గొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఎంఎస్పీ నల్గొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.రేవంత్‌రెడ్డి మాదిగలతో తియ్యగా మాట్లాడి, మాదిగలపట్ల ఎంతో ప్రేమ ఉన్నట్లు నటిస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నాడని అన్నారు.ఆగస్ట్ 1న సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన అర్ధగంటలో సీఎం రేవంత్‌రెడ్డి దేశంలోనే మొట్టమొదటిగా తెలంగాణలో వర్గీకరణ చేస్తామని ప్రకటించారన్నారు.. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ మాదిగ, సూర్యాపేట, భువనగిరి యాదాద్రి జిల్లాల ఎంఎస్పి అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ, నల్ల చంద్రస్వామి మాదిగ, నల్లగొండ, సూర్యాపేట ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ, వినయ్ మాదిగ, మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లపాక వెంకన్న మాదిగ, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు మాదిగ, రాష్ట్ర నాయకులు లంకపల్లి నగేష్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు అడేపు నాగార్జునమాదిగ, మేడి శంకర్ మాదిగ, కొమిరే స్వామిమాదిగ, కందుల మోహన్‌మాదిగ, ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మృతి చెందిన గిరిజన విద్యార్థిని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నిరుపేద కుటుంబానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్థికసాయం అందజేసి మరోసారి తన దాతృత్వం చాటుకున్నారు.వివరాలు ఇలా ఉన్నాయి. దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని సాత్ తండాకు చెందిన రూపవత్ శిరీష (15) తొమ్మిదో తరగతి చదువుతూ రెండు రోజుల కింద పురుగుల మందు తాగి అపస్మారత స్థితిలోకి వెళ్ళింది.దీంతో కుటుంబసభ్యులు మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో అక్కడినుంచి చికిత్స కోసం నల్గొండ జిల్లా కేంద్రఆస్పత్రికి తీసుకువచ్చారు.చికిత్స పొందుతూ శిరీష ఆదివారం ఉదయం మృతి చెందింది.విషయం తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గిరిజన విద్యార్థిని మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. ఎంతో భవిష్యత్ ఉన్న విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమైన విషయమని పేర్కొన్నారు.డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ ద్వారా శిరీష తల్లిదండ్రులకు రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు.



లిటిల్ సోల్జర్స్ ఆధ్వర్యంలో ఇరు కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

మిర్యాలగూడ బొక్కమంతలపాడు చెందిన వంశీకృష్ణ ఖమ్మంలో పౌరోహిత్యం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు.తల్లి శ్రీదేవి మేనెంజెటిస్ (మెదడుకు సంబంధించిన)వ్యాధితో బాధపడుతున్నారు.చికిత్సకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని నకిరేకల్‌కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ రూ.20,200 ఆర్థిక సాయం అందించారు.అదేవిధంగా హైదరాబాద్ జిల్లెలిగూడకి చెందిన శ్రీకాంత్‌చారిది నిరుపేద కుటుంబం.రెండు కిడ్నీలు ఫెయిలవ్వడంతో తల్లి కిడ్నీ ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. చికిత్సకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని రూ.20,200 సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్ ఫౌండేషన్ ఫౌండర్ కర్నాటి నరేష్, బోడకుంట శ్రీనివాస్,బొల్లేని నవీన్, వంశీకృష్ణచార్యులు పాల్గొన్నారు.



మరోసారి దాతృత్వం చాటుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

- ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని కొత్తవారిగూడెం గ్రామస్తులు ఆదివారం ఎమ్మెల్యే వేముల వీరేశం, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బండపాలెం ఊరు చివరి నుండి కొత్త వారి గూడెం వరకు రూ.81 లక్షలతో బీటీ రోడ్డు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.బీటీ రోడ్డు లేక రాకపోకలకు రాకపోకలకు అనేక ఇబ్బందులు పడ్డామని, వర్షాకాలంలో విద్యార్థులు స్కూల్‌కు వెళ్లాలంటే ఇబ్బందులు తప్పడం లేదని తెలిపారు.బీటీ రోడ్డు మంజూరు చేయించిన ఎమ్మెల్యే వేముల వీరేశానికి రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్త సంతోష్‌రెడ్డి, సాబాది రమేష్‌రెడ్డి,సబాది రవీందర్‌రెడ్డి, కొత్త వెంకటరెడ్డి, భాస్కర్‌రెడ్డి,సబాది శంకర్‌రెడ్డి, సత్తిరెడ్డి,శేఖర్‌రెడ్డి,మనోహర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా కానుకుంట్ల రేఖ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా భువనగిరి మండలం బొల్లెపల్లి గ్రామానికి చెందిన కానుకుంట్ల రేఖ ఎంపికయ్యారు. ఈ మేరకు ఈనెల 19వ తేదీన రాత్రి ఉత్తర్వులు వెలుపడ్డాయి. వైస్‌చైర్మెన్‌గా బల్స్ రాజేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులుగా కొలిచిలిమి శ్యామ్, తాడూరునర్సింహ, బానోతు దేవ్‌సింగ్, మద్ది అంజిరెడ్డి, రేణిగుంట లాలయ్య, చిన్నం శ్రీనివాస్, పిట్టలరజిత, కే.దానయ్య,ధీరావత్ శ్రీను, ప్రొద్దుటూరు ప్రశాంత్, రంగా కృష్ణయ్య, పీఏసీఎస్ భువనగిరిచైర్మెన్, జిల్లా మార్కెటింగ్ శాఖఅధికారి, వ్యవ సాయశాఖ ఏడీఏ, భువనగిరి మున్సిపల్ చైర్మెన్లు, సభ్యులుగా ఉత్తర్వులో పేర్కొన్నారు.



చెరుపల్లి లక్ష్మమ్మకు ఘననివాళి

ఆలేరుటౌన్ : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాతృమూర్తి చెరుపల్లి లక్ష్మమ్మ దశదిన కర్మను పురస్కరించుకొని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. చెరుపల్లి లక్ష్మమ్మ పార్టీ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.నివాళులర్పించిన వారిలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి, పార్టీ సభ్యులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చిమిర్యాల పీఏసీఎస్ ఆధ్వర్యంలో నల్లబండగూడెం గ్రామ శివారులో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని, కోదాడ పిఎసిఎస్ ఆధ్వర్యంలో తమ్మర గ్రామం శివారులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం వరి ధాన్యం ఏ గ్రేడ్ రకానికి 2320 రూపాయలు, సాధారణ రకానికి రూ.2300 క్వింటాలకు అందిస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం సమీపంలో ఇతర మండలాలకు చెందిన వడ్లను కూడా కొనుగోలు చేయాలి అని ఎమ్మెల్యే దృష్టికి పలువురు రైతులు తీసుకుని వెళ్లారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి స్పందిస్తూ కచ్చితంగా సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, ఆర్డీవో సూర్యనారాయణ, ఎమ్మార్వో వాజిద్ అలీ, ఏడిఏ ఎల్లయ్య, ఏవో రజని, చైర్మన్ లు కొత్త రఘుపతి, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మన్ ముత్తావరపు రమేష్ ,కొత్త గురవయ్య, కొత్త బ్రహ్మయ్య ,డైరెక్టర్లు కమతం వెంకటయ్య, నర్రా వెంకటేశ్వర్లు, ముంద్రా నరసింహారావు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- మాజీ మంత్రి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



రాంరెడ్డి వరూధిని దేవి జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఐ హాస్పిటల్ సూర్యాపేట ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం తన సతీమణి రాంరెడ్డి వరూధిని దేవి జ్ఞాపకార్థం సూర్యాపేట మండల పరిధిలోని కాసరాబాద్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి సహకారంతో సూర్యాపేట నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గతంలో స్వర్గీయ మీలా సత్యనారాయణ చైర్మన్ గా వున్న సమయంలో తాను శాసనసభ్యునిగా లయన్స్ ఐ హాస్పిటల్ నిర్వహించిన కార్యక్రమాలలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 500 మందికి కంటి పరిక్షలు నిర్వహించారు. సోమవారం నుండి ఆపరేషన్‌లు చేస్తామని లయన్స్ఐ హాస్పిటల్ చైర్మన్ దోసపాటి గోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, పార్టీ సూర్యాపేట మండల అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, లయన్స్ క్లబ్ చైర్మన్ మర్రి లక్ష్మారెడ్డి, కోశాధికారి చిలుముల శ్రీనివాస రెడ్డి, నంద్యాల నర్సింహ రెడ్డి, సురేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అబ్దుల్ రహీం, చెంచల శ్రీనివాస్, నాగుల వాసు, ఆలేటి మాణిక్యం, పోలగాని సైదులు పాల్గొన్నారు.

అనాజిపురం చెరువులోకి గోదావరి నీళ్లను తెప్పించాలి



- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలములోని అనాజిపురం చెరువులోకి గోదావరి నీళ్లను తెచ్చి ఈ ప్రాంత రైతాంగానికి, ప్రజలకు సాగు తాగునీరు అందించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. ఆదివారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సీపీఐ(ఎం) 11వ గ్రామ శాఖ మహాసభ సీనియర్ నాయకులు ఎదునూరి మల్లేశం, ముచ్చపతి బాలయ్య అధ్యక్షతన జీఎస్‌పీ ఫంక్షన్ హాల్‌లో జరగగా ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. ఆనాడు ఆపార్టీ ఆధ్వర్యంలో అనాజిపురం పరిధిలోని గ్రామాలకు సాగునీరు లేక ఎడారిగా మారితే ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని బునాదిగాని కాలువ కోసం పోరాడి సాధించామని తెలియజేశారు.నేడు ఆ మూసీ నీళ్ల పాలకుల తప్పిదాల వల్ల కాలకూట విషంగా మారి ప్రజల బతుకులు ఆగమవుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు.మూసీ మురికి నీరుతో పండిన పంట, కూరగాయలు, చాపలు, గడ్డి, కల్లు మొత్తం కూడా విషమంగా మారుతుం దని అనేకమంది శాస్త్రవేత్తలు చెబుతు న్నారని దానితో ప్రజలు అనారోగ్యాలకు గురై అనేక అవస్థలు ఎదుర్కొంటు న్నారని పేర్కొన్నారు.మూసీ నీటికి ప్రత్యామ్నాయంగా అనాజీపురం చెరువులోకి గోదావరిజలాలు అందించడానికి అవకాశం ఉందని నర్సింహ తెలియజేశారు.వడపర్తి కత్వలోకి గోదావరి జలాలు తీసుకువచ్చి భువనగిరి పెద్దచెరువు నింపి ఆ చెరువు ద్వారా అనాజిపురం చెరువులోకి గోదావరిజలాలు తేవడం ద్వారా అనాజిపురంతో పాటు అడ్డగూడూరు మండలం ధర్మారం వరకు ఈ నీళ్లివ్వడంతో జిల్లాలోని ఐదారు మండలాలు సస్యశ్యామలంగా మారడానికి అవకాశం ఉందన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తగిన నిధులు కేటాయించి ఈ ప్రాంతానికి గోదావరి జలాలు అందించాలని వీటి సాధన కోసం ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభలో మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మాజీ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్ పాల్గొని మాట్లాడగా ఇంకా గ్రామ శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్, మండల కమిటీసభ్యులు గునుగుంట్ల శ్రీనివాస్ కొండపురంయాదగిరి, కడారి కృష్ణ,ఎండి షాబుద్దీన్,ముచ్చపతి బాలయ్య, బొల్లెపల్లి స్వామి, వెంకటస్వామి, మొగిలిపాక సుధాకర్, ఎండి ముస్తఫా, ఎండి అఫ్జల్, రఫీక్, ఏదునూరు జమ్మయ్య, పోషాలు, గంగనబోయిన పాండు, గంగనబోయిన రాజు, భిక్షపతి, కృష్ణ, పిట్టల శ్రీశైలం, కిషన్, ప్రవీణ్,గణేష్, క్రాంతి, నరేష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఐ స్వప్న, ఏపిఎం మంజుల అన్నారు. మండలం లోని కందగట్ల గట్టికల్, ముక్కుడు దేవులపల్లి గ్రామాలలో ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలనీ ప్రారంభించారు. రైతులు 17 శాతం తేమ వచ్చే విధంగా ధాన్యాన్ని ఆరా బెట్టి మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసి చందు,శిగ శ్రీను, పాండు నాయక్, ఆయోధ్య, సంధ్యాల వెంకన్న, పచ్చిపాల వెంకన్న రైతులు, సంఘ బంధం సభ్యులు రైతులు పాల్గొన్నారు.

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

సోమవారం | అక్టోబర్ 21, 2024 | www.navatelangana.com

మండల అభివృద్ధికి జేపీసీ ఏర్పాటు

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండలంలోని నెమ్మికల్ గ్రామంలో ఆత్మకూర్(ఎస్) మండల అభివృద్ధికోసం సామాజిక కార్యకర్తల ఆధ్వర్యంలో జేఏసీ(జాయింట్ యాక్షన్ కమిటీ) ఏర్పాటు చేయడం జరిగింది. ఆదివారం మండల పరిధిలోని నెమ్మికల్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు, విద్యావంతులు, పాత్రికేయులు, అడ్వకేట్స్, విద్యార్థి ఉద్యమ నాయకులు మండల వ్యాప్తంగా ఉమ్మడిగా జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేశారు. త్వరలో పూర్తి కార్యచరణ వెల్లడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ దండ వెంకటరెడ్డి, సీనియర్ పాత్రికేయులు, భూపతి రాములు, విద్యార్థి నాయకులు, భారీ అశోక్, పందిరి మాదవరెడ్డి, తగుళ్ళ జనార్ధన్, కృపాకర్, బెల్లంకొండ పర్వతాలు, గంగరాజు, కరుణాకర్ మల్లేష్, జానయ్య, మేడి కృష్ణ, గుండు వెంకన్న, గుండు రమేష్, వినోద్, లింగయ్య పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-గరిడేపల్లి



బాల్యంలో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకున్న పూర్వ విద్యార్థులు మండల కేంద్రంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 1993-94 బ్యాచ్‌కి చెందిన పదోతరగతి విద్యార్థులు పదోతరగతి పూర్తి అయి 30 సంవత్సరాల తర్వాత ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 30 ఏళ్ల తర్వాత పిల్లలు మళ్లీ బడికి వచ్చినట్టు తమ బాల్యాన్ని తలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పానుగోత్ చత్రు నాయక్,పూర్వ ఉపాధ్యాయులు పిన్నపురెడ్డి చంద్రారెడ్డి,నలబోలు వెంకటరెడ్డి,సకినాల వెంకయ్య,అలుగుబెల్లి కృష్ణారెడ్డి,కొండ బిక్షపతి,కంచనపల్లి నాగేశ్వరరావు చారి,రంగారెడ్డి,అమృతా రెడ్డి,వెంకట్ లక్ష్మి,మాజీ విద్యా కమిటీ చైర్మన్ పోలిశెట్టి అంజయ్య,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్లతో కుమ్మక్కుతోనే.. సీఎంఆర్ బకాయిలు !

- బకాయి ఉన్న యజమానులకు తూతూమంత్రంగా నోటీసులు
- గడువుదాటినా చెల్లించని మిల్లులపై చర్యలు శూన్యం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



జిల్లాలో కొంతమందిసివిల్ సప్లై అధికారుల మరియు రైస్ మిల్లుల యజమాన్యం అంతర్గతంగా కుమ్మక్కు రాజకీయాల వల్లనే కోట్లాది రూపాయల సీఎంరైస్ ఇచ్చిన గడువు తేదీలోగా ఇవ్వకుండా కాలయాపన చేస్తూ మిల్లర్లు ప్రభుత్వానికి బకాయి పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అధికారులు ఒక సీజన్లో బకాయి పడ్డ సిఎంఆర్ బియ్యం తమకు రాకపోయినప్పటికీ నిర్లక్ష్యంగా అవినీతికి పాల్పడుతూ రెండవ సీజన్‌కు సివిల్ సప్లై అధికారులు ధాన్యం కేటాయింపులు చేశారు. ఈ విధంగా సీఎంఆర్ బియ్యం బకాయి పడ్డ రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు చేసుకుంటూ పోవడం వల్ల కోట్లాది రూపాయల సీఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి బకాయి పడుతున్నారు. సీఎంఆర్ బకాయిలు ఉన్న రైస్ మిల్లు యజమానులకు తూతూ మంత్రంగా నోటీసులు ఇవ్వడం వారు నోటీసులో పేర్కొన్న విధంగా సీఎంఆర్ బియ్యం పెట్టకపోయినా మరల గడువు తేదీని పెంచటం పెంచిన గడువులోగా బకాయిలను చెల్లించని మిల్లులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడంలో అధికారులు వైఫల్యం చెందారు. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కోట్లాది రూపాయల సీఎంఆర్ రైస్ గత రెండు మూడు సంవత్సరాలుగా ప్రభుత్వానికి మిల్లర్లు బకాయిపడ్డారు. కొంతమంది రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి పెట్టాల్సిన సీఎంఆర్ ధాన్యాన్ని కూడా బహిరంగ మార్కెట్లో అమ్ముకొని లక్షలాది రూపాయలు సంపాదించారు. తిరిగి ప్రభుత్వానికి బకాయి పడ్డ సీఎంఆర్ రైస్ పెట్టటానికి ఏవో కుంటి సాకులు చెబుతూ కాలం వెళ్లబుచ్చుతన్నారు. దీంతో సివిల్ సప్లై శాఖకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది. దీంట్లో రాజకీయ నాయకుల జోక్యం కూడా ఉండటం వల్ల రైస్ మిల్లర్లకు ఒక అండగా నిలుస్తున్నట్టు సమాచారం.

నల్లగొండ జిల్లాలో పచ్చి బియ్యం మిల్లులు 22, బాయిల్డ్ బియ్యం మిల్లులు 63, సూర్యాపేట జిల్లాలో పచ్చి బియ్యం మిల్లులు 24, బాయిల్డ్ బియ్యం మిల్లులు 40, యాదాద్రి జిల్లాలో పచ్చి బియ్యం మిల్లులు 12, బాయిల్డ్ బియ్యం మిల్లులు 35 ఉన్నాయి. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ డీఫాల్ట్ మిల్లర్లకు ఇచ్చేది లేదని ప్రభుత్వం ఈనెల 17వ తేదీన జరిగిన క్యాబినెట్ మీటింగ్‌లో నిర్ణయం తీసుకుంది. ఈసారి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో దాదాపు 100 మిల్లులకు పైగా ధాన్యం కేటాయింపును నిలిపివేయాలని అధికారులు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

గత సంవత్సరం వానాకాలం యాసంగి పరిగణలోకి తీసుకుంటే ఉమ్మడి జిల్లాలో దాదాపు 31 పైగా డిఫాల్ట్ మిల్లులను ప్రభుత్వం బ్లాక్ లిస్టుల పెట్టే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లాలో సీఎంఆర్ ధాన్యం కేటాయింపులు జరుపుతున్న మిల్లులు 196 వరకు ఉన్నాయి. ప్రతి సీజన్లో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆ మిల్లులకు కేటాయించి వారి నుండి బియ్యం తీసుకుంటుంది. సీఎంఆర్ బియ్యం ఇవ్వడంలో కొంతకాలం నుంచి మిల్లర్లు తమ ఇష్టానుసారంగా ప్రవర్తించడంతో ప్రభుత్వానికి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతోంది. కోట్ల రూపాయలు విలువ చేసే బియ్యం మిల్లర్ల వద్ద ఉండటంతో పౌరసరఫరాల శాఖకు నష్టం వస్తోంది.

ఇప్పటికే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వానాకాలంలో 20 రైస్ మిల్లులు రబీలో 17 మిల్లులు డిఫాల్ట్ జాబితాలో ఉన్నట్లు సమాచారం. సీఎంఆర్ ధాన్యం కేటాయించిన వడ్లను బియ్యంగా మార్చి ఇవ్వడానికి మిల్లర్లుకు 6 నెలల గడువిస్తారు. కానీ పలువురు మిల్లర్లు తమకు కేటాయించిన ధాన్యం బహిరంగ మార్కెట్లో అమ్ముకొని ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యం సకాలంలో ఇవ్వకుండా ఏడాది రెండేళ్లుగా జాప్యం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చూసుకున్నట్లయితే మిల్లర్ల నుంచి సుమారు రూ.12 వేల కోట్ల విలువైన బియ్యం రావలసి ఉందని సమాచారం. ఏది ఏమైనా సివిల్ సప్లై శాఖలో టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేసి సకాలంలో సీఎంఆర్ రైస్ సకాలంలో పెట్టని మిల్లులపై చర్యలు తీసుకుంటూ ఏ సీజన్లో బియ్యం ఆ సీజన్లో ప్రభుత్వం తీసుకున్నట్లయితే ఇటు మిల్లర్లకు అటు ప్రభుత్వానికి ఇరువురికి ఇబ్బందులు లేకుండా ఉండేది. ఏపీలో కస్టం మిల్లింగ్ చార్జీలు క్వింటాకు రూ.110 ఇస్తుండగా తెలంగాణలో మాత్రం కేవలం రూ.10 మాత్రమే ఇస్తున్నారని మిల్లర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని పరిష్కరించాల్సిన అవసరం ఉంది.



అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలి

- ప్రజా ఉద్యమ కేంద్రాలు సీపీఐ(ఎం) కార్యాలయాలు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డి జహంగీర్

నవతెలంగాణ-రామన్నపేట

జీవితాంతం ప్రజల కోసం పనిచేసిన అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించి సాగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డి జహంగీర్ సూచించారు. మండలంలోని మునిపంపుల గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన అమరవీరుల స్మారక భవనం- ఆపార్టీ గ్రామ శాఖ కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఆ పార్టీ కార్యాలయాలు ఉద్యమ కేంద్రాలుగా పనిచేస్తాయని తెలిపారు. మునిపంపులలో కొంతకాలంగా ఆధిపత్యవర్గాలను ఎదిరించి అసమానతలపై, ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించామన్నారు.

రైతులు మద్దతు ధర పొందాలి

- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

నవతెలంగాణ-మునగాల



మునగాలలో..

కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధరలు పొందాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బరాత్ గూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మున గాల పిఏసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఎన్నికలకు ముందు రైతులు కిచ్చిన వాగ్దానాలు మేరకు వరి పంటలకు ఐదు వందల బోనస్ అందిస్తుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమం మునగాల సింగిల్ విండో చైర్మెన్ కందిబండ సత్యనారాయణ, మాజీ సింగిల్ విండో చైర్మన్లు నల్ల పాటి శ్రీనివాస్,రైతు సంఘం జిల్లా నాయకులు సంఘం డైరెక్టర్ దేవరం వెంకటరెడ్డి,దేశి రెడ్డి స్టాలిన్ రె డ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వుప్పుల జానికిరెడ్డి ఎలకా నరేందర్ రెడ్డి, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్,ఆర్ ఐ రామారావు, సంఘం సిఈఓ రాజుల బసవయ్య, పాల్గొన్నారు.

చిలుకూరు: కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఆరుగాలంకష్టించి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మ వద్దన్నారు కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి బోనస్ 500 తీసుకోవాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ధ్రువ కుమార్ మండల ఎంపీడీవో గిరిబాబు మండల ఏపీవో పి నరసయ్య సంభావన సంఘాల మహిళలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రైతుభరోసాపై మంత్రి వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు మేక అశోక్‌రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

రైతు భరోసాపై రాష్ట్ర మంత్రి చేసిన వ్యాఖ్యలను భేషరతుగా ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని మునిపంపుల గ్రామంలో గోకారం అంజయ్య ప్రాంగణంలో ఆ పార్టీ గ్రామ 21వ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మ్యానిఫెస్టోలో రైతు భరోసా ఇస్తామని చెప్పి ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతు భరోసా అందించలేమని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పడం సరికాదన్నారు. ఖరీఫ్ సీజన్ లో 750కోట్ల రూపాయలు ఉన్నాయని ప్రభుత్వం చెప్పిన మాటలు నమ్మి రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి ఇబ్బంది పడుతున్నారన్నారు. అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి మాట మార్చి సన్న రకాలకు మాత్రమే ఇస్తామనడం మోసపూరితం కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు వనం ఉపేందర్, బలగూరి అంజయ్య, మాజీ ఎంపీటీసీ మేకల క్రిష్ణ, ఐద్వా మండల కార్యదర్శి జంపాల అండాలు, శాఖ కార్యదర్శి తొలుపునూరి శ్రీనివాస్, గంటపాక ముత్యాలు, తాళ్లపల్లి జితేందర్, తొలుపునూరి చంద్రశేఖర్, జోగుల శ్రీనివాస్, గంటెపాక శివ కుమార్, భూడిద బిక్షం, నోముల రమేష్, జంపాల ఉమాపతి, ఉంద్రాతి నర్సింహ, పులిపాలుపుల నాగార్జున, జోగుల ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.





భక్తులకు కొండపైనే 200 గదులు ఏర్పాటు

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

రాబోయే రోజుల్లో భక్తులు కొండపైనే బస చేసే విధంగా 200 గదులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు.ఆదివారం భక్తుల సౌకర్యార్థం వృద్ధులు,వికలాంగులు,చిన్న పిల్లల తల్లులు బ్యాటరీ వాహనాల కోసం వేచి ఉండే స్థలాన్ని, దివ్య విమాన గోపురంకు బంగారు తాపడం విరాళాలు స్వీకరించే కౌంటర్,డోనర్ సెల్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా డోనార్ సెల్‌కు రూ. 1,16,000 చెక్కును ఈఒకు విరాళంగా అందజేశారు.సీఎం రేవంత్‌రెడ్డి 100 జీవోతో బంగారు తాపడానికి అనుమతిచ్చారని బంగారు తాపడం కొరకు భక్తులు అధిక సంఖ్యలో విరాళాలు ఇవ్వాలని కోరారు.భక్తుల సౌకర్యార్థం ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టామని రాబోయే రోజుల్లో రెండువేల కార్లు కొండపైనే పార్కింగ్ ఉండే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు.లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం భక్తులకు సులభతరంగా అయ్యేవిధంగా కృషి చేస్తున్న ఈవో,చైర్మెన్లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగులు కూడా తమ ఒక్కరోజు వేతనాన్ని విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఈవో భాస్కరరావు,ధర్మకర్త బి.నర్సింహామూర్తి, మార్కెట్ కమిటీ చైర్మెన్ అయినాల చైతన్య, మున్సిపల్ చైర్మెన్ ఎరుకుల సుధమహేందర్‌గౌడ్, కౌన్సిలర్లు గుల్లపల్లి వాణి భరత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మూసీ పరివాహక ప్రాంత ప్రజల ఆరోగ్యమే ముఖ్యం



- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

మూసి పరివాహక ప్రాంత ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం, యాదగిరిగుట్ట మండలం గౌరయిపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సెంటర్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా సంక్షేమం, అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందరికీ అందుతున్నాయని అన్నారు. గత పాలకులు పదేళ్లుగా విస్మరించిన పనులను ఒక్కొక్కటిగా పురోగతి తీసుకొస్తున్నామన్నారు.అధికారం కోల్పోయి మదంతోటి కేటీఆర్, హరీష్‌రావు మతిభ్రమించి మాట్లాడుతున్నారు అని అన్నారు. ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి, హైదరాబాద్ మూసి పరివాహక ప్రాంతాన్ని సుమారు కోటి యాభై లక్షల మందికి మూసి ఇబ్బందిగా ఉంది, మూసి పరివాహక ప్రాంతంలో రైతులు పండించిన పంటలు కాని, కూరగాయలు గాని కొనలేని పరిస్థితి ఉంది అన్నారు. మూసి పరివాహక ప్రాంతంలో నివసించే ప్రజలు అనేక రకాల జబ్బులతో బాధపడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మూసీ ప్రక్షాళన, మూసీ సుందరీకరణ చేపట్టిందన్నారు.ఉమ్మడి నల్గొండ ప్రజలు ఆరోగ్యంగా ఉండొద్దా? అని బీఆర్ఎస్‌ను పశ్నించారు.మూసీ పరివాహక ప్రాంత ప్రజలు ఏకమైతే బీఆర్ఎస్‌ను తరిమికొడతారన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చీరశ్రీశైలం, మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎడ్ల రాంరెడ్డి, పన్నీరు వీరేశం, పన్నీరు భరత్‌గౌడ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా మెడికల్ క్యాంపులు

నవతెలంగాణ-చింతలపాలెం

మండల కేంద్రంలో గత పదిహేను రోజులుగా డయేరియా కేసులు రోజురోజుకు పెరుగుతున్నా. డాక్టర్లు మాత్రం తూతూ మంత్రంగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నారు. దీంతో రోగులు వ్యాధి తీవ్రత ఎక్కువ అవటంతో ప్రైవేట్ హాస్పిటల్‌కి వేల రూపాయలు ఖర్చు పెట్టి వైద్యం చేయించుకోవాల్సిన దుస్థితి గ్రామంలో ఏర్పడిందని గ్రామస్తులు వాపోతున్నారు. కేవలం టాబ్లెట్స్ ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలో అధికారులు ఒక గది ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటికీ ఆ గదిలో ఎటువంటి బెడ్స్ ఏర్పాటు చేయకుండా రోగులకు కనీసం సెలైన్ పెట్టే పరిస్థితి కూడా లేదన్నారు. ఇంజక్షన్ చేసే వైద్య అధికారులు రాకపోవడంతో కేవలం ఏఎన్ఎంలు, ఆశ వర్కర్‌తో నామ మాత్రంగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. వారం క్రితం చింతలపాలెం గ్రామానికి డిఎంహెచ్ఓ, ఒకసారి డిప్యూటీ డిఎంహెచ్వో రెండుసార్లు సందర్శించినా, డయేరియా కేసులు మాత్రం రోజు రోజుకి పెరుగుతున్నాయే తప్ప తగ్గటంలేదని వాపోతున్నారు. దీంతో గత్యంతరం లేక రోగులు ప్రైవేట్ హాస్పిటల్ వైపు వెళ్లవలసిన పరిస్థితి నెలకొంది. చింతలపాలెం మండల కేంద్రానికి కేటాయించిన వైద్య అధికారిని చింతలపాలెం అందుబాటులో ఎందుకు ఉంచట్లేదని స్థానిక ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి. ఏ ఒక్కరు కూడా మెడికల్ క్యాంపు దగ్గర రాకపోవడానికి కారణం తెలుసుకోవాలని, కనీసం బెడ్ ఏర్పాటు చేసే బాధ్యత తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ప్రతిరోజు మానిటరింగ్ చేయాలని చింతలపాలెం వైద్యాధికారి చింతలపాలెం లోనే ఉండేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



మెయిల్ ద్వారా నిరసన వ్యక్తం చేసిన గ్రామీణ యువత

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేటలో ఏర్పాటు చేయనున్న ఆదానీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వ్యతిరేకిస్తూ పట్టణానికి చెందిన యువకులు ఆదివారం ఈమెయిల్, జీమెయిల్ ద్వారా కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు తమ నిరసనను వ్యక్తం చేశారు.ఎట్టి పరిస్థితులలో కాలుష్యం సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయొద్దని మెయిల్ ద్వారా కోరారు.కంపెనీ ఏర్పాటుకు అనుమతి ఇచ్చినట్లయితే రామన్నపేటతో పాటు కొమ్మాయిగూడెం, సిరిపురం, జనంపల్లి, వెల్లంకి, బోగారం నీర్నెంముల, లక్ష్మాపురం, మునిపంపుల, తుమ్మలగూడెం, కొత్తగూడెం,గ్రామాలకు చెందిన సుమారు 40వేల మంది ప్రజలను బ్రతికుండగానే చంపినట్లు అవుతుందని బాధాతప్త హృదయాలతో తమ ఆవేదనను ఈమెయిల్ రూపంలో వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మిర్యాల మల్లేష్, బాలగోని శివకుమార్, బడుగు రఘు, కల్లూరి నరేష్, ఎండి అంజద్, బాసని రాజు, జాల అమరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన విద్యార్థిని మృతి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ఎస్టీ గురుకుల పాఠశాలలో 9వతరగతి చదువుతున్న శిరీష(14) శుక్రవారం ఆత్మహత్యాయత్నం చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఐసియు లో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం సుమారు 8 గంటల ప్రాంతంలో మృతి చెందినట్లు ఎస్టీ గురుకుల పాఠశాలల ఆర్సీఓ అగస్టినా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే విషయాన్ని ఆర్సీఓ కలెక్టర్‌కు తెలిపారు. కాగా శిరీష మృతిచెందటం పట్ల ఆమె తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-వేములపల్లి

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్ష ,కార్యదర్శులు డాక్టర్ సతీష్, డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మంచి పోషకాలతో ఉన్న ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రాజు, డాక్టర్ జానకి రాములు, డాక్టర్ బాలాజీ, డాక్టర్ వసంత , డాక్టర్ వాసవి, నాయకులు కట్ట మల్లేష్ గౌడ్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంపద సృష్టిస్తున్న వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టం తేవాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారిఐలయ్య

నవతెలంగాణ-దేవరకొండ



దేశానికి సంపద సృష్టిస్తు పెడుతున్న వ్యవసాయ కార్మికులకు సమగ్ర వేతన చట్టం తీసుకురావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారని ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నేరేడు గుమ్మ మండలంలోని పెదగుండు తండాలో జరిగిన సీపీఐ(ఎం) శాఖా మహాసభలో పాల్గొని మాట్లాడారు.పేదలను ఎన్నికల్లో పావుల్లా వాడుకొని వారి అభివృద్ధికి అనేక వాగ్దానాలు ఇచ్చి, ఎన్నికల అనంతరం వాటిని అమలు చేయని దుస్థితి దేశంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను ప్రతి సంవత్సరం సవరణ చేసి అమలు చేయవలసిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. పదేండ్లుగా దేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీ రాష్ట్రాన్ని పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వాలు కనీస వేతనాలను అమలు చేయడలో విఫలమయ్యాయని విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీస వేతనాలు అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా కనీస వేతనాలు చట్టాన్ని సవరణ చేయించి, గ్రామాలలో సభలు సమావేశాలు నిర్వహించి ప్రచారం చేయవలసిన అవసరం ఉందన్నారు. పొద్దంతా పనిచేసిన వ్యవసాయ కార్మికులకు సరైన వేతనం లేక అర్ధాకలితో జీవిస్తున్న పరిస్థితి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా సమగ్ర వేతన చట్టం రూపొందించి అందులో వ్యవసాయ కూలీలకు 6 గంటల పని, రోజు కూలి రూ. 600, బీమా సౌకర్యం, విద్యా, వైద్యం అభివృద్ధి, సంక్షేమము లాంటివి చేర్చి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి దానిమీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీలకు ఉపాధిని లేకుండా చేస్తుందన్నారు.ఈ మహాసభలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నల్ల వెంకటయ్య, మండల కార్యదర్శి నాగటి నాగరాజు, గ్రామ కార్యదర్శి రవీందర్ నాయక్, భీముడు నాయక్, మాన్సింగ్ నాయక్, కుమార్ నాయక్, జానీ నాయక్, హస్నా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-వేములపల్లి

మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామంలో శ్యామల వెంకన్న(55) కుటుంబాన్ని ఆదివారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పరామర్శించారు. శనివారం రాత్రి శ్యామల వెంకన్న అనారోగ్యంతో మృతి చెందాడు. మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించాడు. అనంతరం కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట కాంగ్రెస్ మండల మండల అధ్యక్షులు మాలికాంతరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య గడ్డం కృష్ణ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ ప్రతినిధి సాదత్ అలీకి సన్మానం

నవతెలంగాణ-క్లాక్‌టవర్

నవతెలంగాణ దినపత్రిక ప్రతినిధిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎండి సాదత్ అలిని విశ్వకర్మ సేవా సంస్థ వ్యవస్థాపకులు పెందోట సోమయ్య ఆదివారం నవతెలంగాణ కార్యాలయంలో సన్మానించారు. నవతెలంగాణ ప్రతినిధిగా మరింత రాణించి పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలబడాలని కోరారు. ఎండి సాదత్ అలీ గత నెల 31 వరకు నార్కట్‌పల్లి నవతెలంగాణ విలేకరిగా పనిచేసి ఉన్నారు.ఈ కార్యక్రమంలో భారత్ గ్యాస్ బిల్ కలెక్టర్ తాజుద్దీన్, నవతెలంగాణ ఉపసంపాదకులు కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, రామ్మూర్తి, డిజైనర్ నలపరాజు ధర్మేంద్ర, ఆపరేటర్ నలపరాజు సైదులు పాల్గొన్నారు.



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-మాడుగులపల్లి


మండలంలోని పాములపాడు గ్రామంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణను పాములపాడు గ్రామానికి చెందిన గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న బత్తుల సోమయ్య, తెలంగాణ గౌడ సంక్షేమ సంఘండివిజన్ ప్రధాన కార్యదర్శి, వేములపల్లి పిఏసిఎస్ మాజీ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్ మాట్లాడారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి నెమ్మికంటి శ్రీనివాస్,శేష గాని వెంకన్న, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తోట సత్తిరెడ్డి,నరేందర్ రెడ్డి,కలింగారెడ్డి, మాంద్ర గిరి యాదవ్, గౌడ సంఘం తండు సైదులు గౌడ్, ఉపాధ్యక్షుడు శేష గాని వెంకన్న గౌడ్, జేరిపోతుల శ్రీనివాస్ అంతటి సతీష్, గౌడ సంఘం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

నేను అనగా చందా ఆంజనేయులు తండ్రి సత్యనారాయణ వయస్సు: (47) కులం: వైశ్య , వృత్తి: వ్యాపారం,నివాసం: నేరేడుచర్ల అను నా యొక్క ఇంటి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ నెంబర్ 3541/2008 గల డాక్యుమెంటు నా స్వగృహం నుండి ద్విచక్ర వాహనంపై నేరేడుచర్ల లోని యూనియన్ బ్యాంక్‌కు వెళ్తుండగా ఎక్కడో పోయినది.దొరికినవారు నా యొక్క సెల్ నెంబర్ 9704125364, 9703091031 కు దయచేసి తెలియజేయ గలరని మనవి.

తెలంగాణ ఉద్యమకారుల మండల సంఘం ఎన్నిక

నవతెలంగాణ-రాజపేట



మండలకేంద్రంలో ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల సంఘంమండల కమిటీని ఎన్ను కున్నారు.మండలఅధ్యక్షునిగా మారోజు కుమాంస్వామి, ఉపాధ్యక్షుడిగా పెంట సత్య నారాయణ, కోశాధికారిగా రంగ నరేష్‌గౌడ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నాగి ర్తిరాజిరెడ్డి ,రామిడ్ల నరేందర్, ఎడ్ల సత్తిరెడ్డి, కల్వకుంట్ల పోచయ్య, నీల బిక్షపతి ,ఆకి రెడ్డి నర్సింహులు, కాకల ఉపేందర్ మంచాల ప్రభు, సందుల భాస్కర్, జెల్ల వెంకటయ్య పాల్గొన్నారు.